www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 12 ఆదివారం, అక్టోబర్ 05, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
98663 30400



## బీహార్‌లో ఎన్నికల సంఘం కమిషనర్ల పర్యటన

**పాట్నాలో అఖిలపక్ష నేతలతో చర్చలు**

**ఒకేవిడత ఎన్నికలు నిర్వహించాలని కోరిన జెడియూ**

పాట్నా, అక్టోబర్ 04: బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఎన్నికల సన్నద్ధతపై రెండ్రోజుల పాటు అధికారులతో సమీక్షించేందుకు ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, ఎస్ఎస్ సంధు శనివారం ఉదయం పాట్నా చేరుకున్నారు. తాజ్ హోటల్‌లో మిగతా2లో...

## ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

**శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే సాకారం**

**కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ**

**బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీశ్ కుమార్**






న్యూఢిల్లీ, అక్టోబర్ 04: ఇండస్ట్రియల్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా మిగతా2లో...

# మరోమారు హైడ్రా దూకుడు

**కొండాపూర్‌లో 36 ఎకరాల్లో ఆక్రమణల కూల్చివేత**

**హైకోర్టు తీర్పుతో తాత్కాలిక షెడ్లను కూల్చిన హైడ్రా**


**దాదాపు 3600 కోట్ల విలువైన భూమిగా వెల్లడి**



హైదరాబాద్,అక్టోబర్4: భాగ్యనగరంలో హైడ్రా అధికారుల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. శనివారం కొండాపూర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు హైడ్రా సిబ్బంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు మీడియాని పోలీసులు అనుమతించడం లేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను పోలీసులు అడ్డుకుంటున్నారు. కోర్టు ఆదేశాలతో హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో హైడ్రా భారీగా కూల్చివేతలు చేపట్టింది. ఆర్టీఏ



కార్యాలయం పక్కన భిక్షపతి నగర్‌లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ అనుమతించలేదు. మిగతా2లో...



2లో

## నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు


**వారు ఆయుధాలు వదిలి లొంగిపోవాల్సిందే**

**ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది**

**అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోం**

**వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం**

**జగదల్ పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా**



## జంట జలాశయాలకు భారీగా వరదనీరు

**- మరోమారు గేట్లు ఎత్తి మూసీలోకి నీటి విడుదల**

**- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక**

హైదరాబాద్,అక్టోబర్4:ఎగువనుంచి వరద రావడంతో జంటజలాశయాలకు మరోమారు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో జలమండలి అధికారులు జంట జలాశయాల నుంచి భారీ మొత్తంలో మిగతా2లో...

## ఆర్టీసికి దసరా బొనాంజా

2లో

● 110 కోట్ల ఆదాయం దక్కినట్లు వెల్లడి

## ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేయాలి

**ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలి**

**లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీస్ రావు హెచ్చరిక**

**పార్టీ నేతలతో కసలి కొత్తపేట టిమ్స్ నిర్మాణాల పరిశీలన**



హైదరాబాద్,అక్టోబర్4: బిఆర్ఎస్ హయాంలో గతంలో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని కేసీఆర్ తలపెట్టారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నిర్మాణ పనులను రేవంత్‌రెడ్డి సర్కార్ నత్తనడకన మిగతా2లో...



2లో

## కొత్త మద్యం దుకాణాలకు టెండర్లు

**- నోటిఫికేషన్ విడుదల చేసిన ఎక్సైజ్ శాఖ**

హైదరాబాద్,అక్టోబర్4: డిసెంబర్ 1 నుండి తెలంగాణలో ప్రారంభం కానున్న నూతన మద్యం దుకాణాల కోసం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ తాజాగా నోటిఫికేషన్ మిగతా2లో...

## రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ ప్రక్రియ

**రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగదు**

**భూసేకరణలో నాటి బిఆర్ఎస్ నిర్లక్ష్యంలో ఆలస్యం**

**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**



నల్లగొండ, అక్టోబర్ 04: రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ పక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం నాడు మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడుతూ.. 2017- 18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డుకు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూ సేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు. 4లేన్ల ట్రిపుల్ ఆర్ 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతు ఒదని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదనీ,రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్ళకు ఒక న్యాయం,పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదని అందులో ఎలాంటి మిగతా2లో...

## బిసి రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్

**స్థానిక ఎన్నికల్లో 50శాతం మించి రిజర్వేషన్లు**

**సుప్రీంలో పిటిషన్ వేసిన వంగా గోపాల్ రెడ్డి**



న్యూఢిల్లీ,అక్టోబర్ 04: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్‌రెడ్డి సెప్టెంబరు 29న సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈనెల 6న పిటిషన్‌పై విచారణ జరపనుంది. తెలంగాణలో స్థానిక మిగతా2లో...

## బీహార్‌లో ఎన్నికల సంఘం కమిషనర్ల పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈసీఐ సీనియర్ అధికారులు, బిహార్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వినోద్ గుంజ్యాల్ పాల్గొన్నారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన 12 రాజకీయల పార్టీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణపై వారి అభిప్రాయలను ఈసీఐ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని తాము కోరినట్టు జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝా తెలిపారు. బిహార్‌లో శాంతిభద్రతల సమస్య కానీ, నక్సల్స్ సమస్య కానీ లేవనీ, మహారాష్ట్రలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించిన తరహాలోనే బిహార్‌లోనూ ఎన్నికలు నిర్వహించాలని సమావేశంలో కోరామన్నారు. కాగా, ఎన్నికల పక్రియ సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ సహకారం అందించాలని అఖిలపక్ష సమావేశంలో ఎన్నికల కమిషన్ కోరింది. మతసామరస్యం, పరస్పర గౌరవం చాటుకుంటూ ఎన్నికల పండుగలో పాల్గొనాలని, ప్రతి బూత్‌లోనూ పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించింది. ఓటర్ల జాబితా సవరణకు కమిషన్ తీసుకున్న చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు గరిష్ట ఓటర్ల సంఖ్య 1,200గా కమిషన్ నిర్ణయించడాన్ని స్వాగతించారు. ఛాత్ పండుగ పూర్తయిన తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, ఇందువల్ల ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని కమిషన్‌కు తెలిపారు. సాధ్యమైనంత తక్కువ విడతల్లో ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఈనెల 6 లేదా 7వ తేదీన ఎన్నికల కమిషన్ అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

## నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు

**రాయ్‌పూర్,మన జనప్రగతి అక్టోబర్ 04:** కేంద్రం ప్రభుత్వ ఒత్తిడి నేపథ్యంలో ఆయుధాలు వదిలేసి చర్చలకు వచ్చే విషయంలో మావోయిస్టులలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎలాంటి చర్చలు జరపదని, వాళ్లు ఆయుధాలు వదిలేసి లొంగిపోవాల్సిందేనని వ్యాఖ్యానించారు.లొంగిపోయేందుకు మావోయిస్టులు ముందుకు వస్తే తాము స్వాగతిస్తామని హోంమంత్రి అన్నారు. లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని, పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి.. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని చెప్పారు.తమతో చర్చలు జరపాలని మావోయిస్టులు ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని హోంమంత్రి వ్యాఖ్యానించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతాదళాలు తగిన సమాధానం ఇస్తాయని ఆయన హెచ్చరించారు.

## జంట జలాశయాలకు భారీగా వరదనీరు

(మొదటి పేజీ తరువాయి)

నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల వర్షాల కారణంగా వాతావరణ శాఖ మరోసారి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో అప్రమత్తమైన జలమండలి అధికారులు జంట జలాశయాలను పరిశీలించి, అవసరమైతే ముందస్తుగా నీటిని విడుదల చేయమని ఆదేశాలు స్వీకరించారు. ఎగువ నుండి ఉస్మాన్ సాగర్‌కు 300 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నప్పటికీ, 3 గేట్లను తెరిచి 2028 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. హిమాయత్ నగర్ ప్రాంతానికి 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 2 గేట్లను మూడు ఫీట్లు తెరిచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి కలిపి 5000 క్యూసెక్కుల నీటిని జాగ్రత్తగా విడుదల చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి నిర్ణయించారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వర్షాల కారణంగా జలాశయాల్లో నీటి స్థాయి పెరుగుతున్న సమయంలో, ముందస్తు జాగ్రత్తల ద్వారా వరదల దెబ్బలు తగ్గించవచ్చని జలమండలి అధికారులు చెబుతున్నారు. పలు ప్రాంతాల ప్రజల భద్రత కోసం నిరంతరం గేట్ల నియంత్రణ, నీటి విడుదలలను సమీకరించడం జరుగుతుంది.

## కొత్త మద్యం దుకాణాలకు టెండర్లు

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేసింది. ఈ నూతన దుకాణాలకు సంబంధించిన దరఖాస్తులు సెప్టెంబర్ 26 నుంచి స్వీకరిస్తున్నారు. ఇప్పటికే శనివారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 447 దరఖాస్తులు నమోదు అయ్యాయని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం నుండి దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం ఉంది. మేడ్చల్ యూనిట్ పరిధిలో ఉన్న 118 కొత్త మద్యం దుకాణాల కోసం ఇప్పటివరకు 20 దరఖాస్తులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. మొత్తం దరఖాస్తుల స్వీకరణ అక్టోబర్ 18 వరకు కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాలకు నిర్వహకులను ఎంపిక చేసుకోవడం కోసం అక్టోబర్ 23న లాటరీ పక్రియ నిర్వహించనున్నారు. దరఖాస్తు ఫారంతో పాటు ప్రతి దరఖాస్తుదారు రూ. 3 లక్షల డీడీ లేదా చలాన్ రూపంలో చెల్లించిన రశీదు జతపరచాల్సి ఉంటుంది.ఈ కొత్త దుకాణాల్లో గౌడ కులస్థులకు 15 శాతం, ఎస్సీ కేటగిరీకి 10 శాతం, ఎస్టీ కేటగిరీకి 5 శాతం రిజర్వేషన్లు కేటాయించబడ్డాయి. డీడీలు మరియు చలాన్లను జిల్లా ప్రొహిబిషనర్ / ఎక్సైజ్ అధికారి పేరునే తీయాల్సి ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు, రిజర్వేషన్ల వివరాలు, దరఖాస్తు గైడ్‌లైన్స్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచినట్లు ఎక్సైజ్ శాఖ పేర్కొంది.

## ఆర్టీసికి దసరా బొనాంజా

**• 110 కోట్ల ఆదాయం దక్కినట్లు వెల్లడి**

**హైదరాబాద్,అక్టోబర్4:** బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా టీజీఎస్ఆర్టీసీకి రూ.110 కోట్ల మేర ఆదాయం సమకూరినట్లు యాజమాన్యం ప్రకటించింది. ఈ సారి 7,754 ప్రత్యేక బస్సులు నడపాలని తొలుత నిర్ణయించినప్పటికీ.. ఆశించిన మేర ప్రయాణికులు లేకపోవడంతో 5,300 వరకు మాత్రమే తిప్పినట్లు అధికారులు వెల్లడించారు. ప్రత్యేక బస్సుల్లో ఈసారి 50 శాతం వరకు అదనపు ఛార్జీలను వసూలు చేశారు. గత ఏడాది ఇదే సీజన్‌లో 6300 ప్రత్యేక బస్సులు నడపగా.. రూ.114 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాదితో పోల్చితే.. ఈసారి సొంతూళ్లకు వెళ్లిన ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉందని, కొందరు ప్రైవేటు వాహనాలనూ ఆశ్రయించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. తిరుగు ప్రయాణానికి సంబంధించి ఈనెల 5, 6వ తేదీల్లో రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపించాలని సంస్థ నిర్ణయించింది.



## ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత-కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు. అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బ్జడెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. ‑ూష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దు కునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

## మరోమారు హైడ్రా దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను అడ్డుకున్నారు. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. సర్వే నంబర్ 59లోని ఈ భూముల విలువ రూ.3,600 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు 60 ఏళ్లుగా తమ అధీనంలో భూములున్నాయని రైతులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలోని కొండపూర్ లో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించడం ద్వారా . దాదాపు 3600 కోట్ల రూపాయల విలువ చేసే 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపంలోని సర్వే నంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది కబ్జా చేశారని హైడ్రా తెలిపింది. దీనిపై గతంలో రైతులకు అనుకూలంగా రంగారెడ్డి జిల్లా సివిల్ కోర్టు తీర్పు ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పును హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం సర్కార్ కి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అని తేల్చి చెప్పింది. హైకోర్టు తీర్పు మేరకు శనివారం ఉదయం నుంచి కొండాపూర్ లోని బిక్షపతి నగర్ ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణల తొలగింపును భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది చేపట్టింది. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారని హైడ్రా అధికారులు తెలిపారు. అయితే, గతంలో రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది రంగారెడ్డి కోర్టు. రంగారెడ్డి కోర్టు తీర్పును తెలంగాణ హైకోర్టులో సవాల్ చేసింది ప్రభుత్వం. ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది హైకోర్టు. 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తేల్చింది హైకోర్టు. హై కోర్టు తీర్పు మేరకు శనివారం ఆక్రమణల తొలగింపును చేపట్టామని హైడ్రా అధికారులు చెప్పుకొచ్చారు. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించామని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో గత కొన్నేళ్లుగా అక్రమ నిర్మాణాలు భారీ స్థాయిలో వెలిశాయి. కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. యథేచ్ఛగా అక్రమార్కులు నిబంధనలని ఉల్లంఘిస్తున్నారు. అక్రమ నిర్మాణాలతో పలు ప్రాంతాలు వర్షాకాలంలో వరదలకు గురవుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వస్తోండటంతో చర్యలు చేపట్టారు.

## ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తోందని విమర్శించారు. కొత్తపేటలో టిమ్స్ భవనాలను పార్టీ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, వివేకానంద, కాలేరు వెంకటేశ్‌తో కలిసి పరిశీలించారు. పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. హరీశ్‌రావు మాట్లాడతూ.. తమ ప్రభుత్వం ఉండి ఉంటే.. ఇప్పటికే టిమ్స్ పూర్తయ్యేదని చెప్పారు. రాజకీయాలను పక్కనపెట్టి కంటి వెలుగు కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారులో ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు బకాయిలు పెట్టారని విమర్శించారు. కేసీఆర్ తీసుకొచ్చిన మంచి పనులు ఆపాలనే ఆలోచనలో సీఎం ఉన్నారని దుయ్యబట్టారు. ఆరు నెలల్లోపు టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలు పూర్తి చేయాలని.. లేదంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరానికి నలు దిక్కులా నిర్మాణంలో ఉన్న టిమ్స్ ఆస్పత్రి భవనాలను ఆరు నెలల్లోపు పూర్తి చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆరు నెలల్లోపు ఆస్పత్రులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మాణం మొదలుపెట్టిన కొత్తపేట టిమ్స్ ఆస్పత్రిని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పరిశీలించారు. నిర్మాణ పనుల గురించి తెలుసుకున్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎందుకు రెండు సంవత్సరాల నుండి టిమ్స్ ఆసుపత్రి ప్రారంభం కాలేదు. ఆనాడు మేము భూసేకరణ చేసి, టెండర్లు పిలిచి, డిజైన్లు పూర్తి చేసి, 6 అంతస్తుల భవన నిర్మాణం పూర్తి చేసాము.. కానీ ఈ ప్రభుత్వం రెండేళ్లలో 5 ఎ÷-లోర్లు మాత్రమే వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉండి ఉంటే ఈ ఆసుపత్రి గత ఏడాదే ప్రారంభమయ్యి ప్రజలకు సేవలు అందించేది. కుత్బుల్లాపూర్ నియోజకవరంలో రూ.182 కోట్లతో ఇంకో మెడికల్ కాలేజీని కట్టాలని కేసీఆర్ జీవో ఇస్తే, ఈ ప్రభుత్వం అది రద్దు చేసి అల్వాల్ టిమ్స్‌లో కలిపారు. మేడ్చల్ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ లేకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసింది అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీని రూ. 10 లక్షలకు పెంచాను అంటావు.. ఇవాళ ఆసుపత్రుల వాళ్ళు మేము ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయము బంద్ చేస్తాము అని చెప్తున్నారు. నీ పాలన ఎలా ఉంది అంటే.. కాలేజీలు బంద్ చేస్తామని ప్రైవేట్ కాలేజీలు, ఆసుపత్రులు బంద్ చేస్తామని ప్రైవేట్ ఆసుపత్రులు చెప్తున్నాయి. ఆరోగ్యశ్రీకి కేసీఆర్ ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నిధులు ఇచ్చి మంచి వైద్యం అందించాము.. కానీ నువ్వు వచ్చి రూ.1400 కోట్లు ఆరోగ్యశ్రీ కింద బకాయి పెట్టావు. ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేసి.. పేదలకు వైద్యం అందే లాగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలకు ఇటీవల నగారా మోగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది. దీంతో ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల అంశం రోజుకో మలుపు తీసుకుంటుంది. ఇప్పుడు తాజాగా రిజర్వేషన్ల అంశం సుప్రీకోర్టుకు చేరింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ సుప్రీంలో వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ.. పిటిషన్‌లో చెప్పుకొచ్చారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గోపాల్ రెడ్డి వేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగనున్నట్లు సమాచారం. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్లను ఎత్తివేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది.

## రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ పక్రియ

(మొదటి పేజీ తరువాయి)

అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. నల్లగొండ బిడ్డగా..ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు. సంగారెడ్డి నుండి నర్సాపూర్,తూప్రాన్, గజ్వేల్,జగదేవపూర్ వయా భువనగిరి,చౌటుప్పల్ వరకు 161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్మెంట్ లో ఎలాంటి మార్పు ఉండదని,జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు. దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారం తోనే ముందుకు పోతామని తేల్చిచెప్పారు. నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా అంటూ త్వరలోనే ముఖ్యమంత్రి తో మాట్లాడి మంత్రుల కమిటీ వేస్తామని తనను కలిసిన రైతులకు హామీ ఇచ్చారు. అయితే ఇటీవల పత్రికల్లో, సోషల్ మీడియాలో రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ, నిర్మాణం కోసం 45వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కట్టిన,ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల క్షభీభీ ను 7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని,చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం

# హిందూ ముస్లింలు ఐక్యతకు నిదర్శనం గార్మి ఉత్సవాలు

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4( పీపుల్స్ న్యూస్ ) :** గార్మి ఉత్సవాలు హిందూ ముస్లింలు ఐక్యతకు నిదర్శనమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సుభాష్ నగర్ డివిజన్ గంప బస్తీలోని హజ్రత్ సయ్యద్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ రహమతుల్లా అహ్లె, చిల్లా షరీఫ్ దర్గా నందు మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్మీ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తి, త్యాగం, మానవతా విలువల పండుగ గ్యార్మీ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలతా సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, అడప శేషు, సిద్దిక్, సాజిద్, శౌతం రాయ్, నదీమ్, రషీద్, రఫీక్, అంజద్, ఇస్మాయిల్, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# డేంజర్ జోన్‌గా మారిన రామన్నపేట నీర్నంల రోడ్డు మార్గం

**రామన్నపేట అక్టోబర్ 4:** రామన్నపేట మండలం నుంచి లక్ష్మాపురం గ్రామం వెళ్లే మధ్య మార్గంలో అనేక మూలమలుపులు ఉండడం ద్వారా ప్రతి చోట ఏదో ఒక యాక్సిడెంట్ కు గురియావి ప్రయాణికులు ఇబ్బందులకు గురి అవుతున్నారు ప్రధానంగా రామన్నపేట నీర్నంల మార్గ మధ్యలో బొత్తల బావి వద్ద ఇప్పటికి సుమారుగా 20 కి పైన యాక్సిడెంట్లు అయినవి గతంలో ఒకరిద్దరి ప్రాణాలు కూడా ఇదే ప్రదేశంలో పోవడం జరిగింది ఎంతోమంది కాళ్లు చేతులు ఇరగడం ద్వారా ఆర్థికంగా ఇబ్బందులకు గురి అయినారు ప్రాణాపాయ స్థితికి గురి అయినారు ఇట్టి అంశాన్ని రామన్నపేట ప్రస్తుతం ఉన్న ఎంపీడీవో ఏ. రాములు దృష్టికి గ్రామ ప్రత్యేక అధికారి మండల ఎంపీ ఓ రాహుఫ్ దృష్టికి గ్రామపంచాయతీ సెక్రటరీ దృష్టికి ఎపిఓ వెంకన్న దృష్టికి తీసుకువెళ్లిన అక్కడ ఉన్న చెట్లను తొలగించడంలో వీరు విఫలమయ్యారని గ్రామ ప్రజలు యాక్సిడెంట్ అయిన ఫిర్యాదుదారులు తల్లిదండ్రులు చర్చించుకోవడం కోస మెరుపు ఏది ఏమైనా గ్రామానికి ప్రత్యేక అధికారి ఉంటే ఎంత లేకుంటే ఎంత ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అని వివిధ గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన షాద్‌నగర్ యువకులు

**షాద్ నగర్,అక్టోబర్ 04:** దసరా పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డిని షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ యువకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కొడంగల్‌లో తన సొంత ఊరికి దసరా సందర్భంగా విచ్చేసిన ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా షాద్‌నగర్‌కు చెందిన రిపోర్టర్ పట్నం ప్రతాప్ అలియాస్ శ్రీనివాస్ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆయన రాష్ట్ర ప్రజల కోసం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు. రాష్ట్రంలో అభివృద్ధి దిశగా తీసుకుంటున్న అడుగులు ప్రతి పౌరుడికి ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన ఈ సందర్భంగా షాద్‌నగర్ ప్రాంత యువత తరపున పలు స్థానిక సమస్యలను, అభివృద్ధి సూచనలను కూడా సీఎం దృష్టికి తీసుకువచ్చినట్లు సమాచారం. ముఖ్యంగా షాద్‌నగర్ మునిసిపల్ పరిధిలో రోడ్లు, డ్రైనేజ్, లైటింగ్ తదితర ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని కోరినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువత ఉత్సాహాన్ని ప్రశంసిస్తూ, రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గం అభివృద్ధి చెందేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దసరా పర్వదినం సందర్భంగా సాంప్రదాయ, సాంస్కృతిక విలువలను కాపాడుతూ ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని సీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్‌కు చెందిన పలు యువకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి కార్యాలయం షామీర్పేట్‌లో ఘనంగా ప్రారంభం

**షాద్ నగర్,అక్టోబర్ 04:** దసరా పర్వదినం సందర్భంగా అమ్మ ఆశీస్సులతో అన్ని కార్యక్రమాలు విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ, తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి (టీఎంపీస్) ఆధ్వర్యంలో షామీర్పేట్‌లో కొత్త కార్యాలయం అంగరంగ వైభవంగా ప్రారంభించబడింది. ఈ వేడుక పూజా కార్యక్రమాలతో శుభారంభమైంది, ఇందులో రాష్ట్ర కమిటీ నేతలు, జిల్లా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. **ముదిరాజ్ హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం** ఈ సందర్భంగా టీఎంపీస్ నాయకులు మాట్లాడుతూ...ముదిరాజ్ సమాజాన్ని డి గ్రూప్ నుండి ఏ గ్రూప్‌కు మార్చే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో ముదిరాజుల హక్కుల సాధన కోసం గ్రామస్థాయి నుండి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని ప్రకటించారు. అవసరమైతే ఎస్సి,ఎస్టీ, బీసీలతో సహా బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి సంయుక్త పోరాటం నిర్వహిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. **సమాజ ఐక్యతకు పిలుపు** ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నారా బోయిన శ్రీనివాస్ ముదిరాజ్ (ఎన్ ఎమ్ ఆర్), సమాజ ఐక్యత కోసం గట్టి పిలుపునిచ్చారు. ముదిరాజ్ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ముందుకు సాగాలని ఉద్ఘాటించారు.

# పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4 ( పీపుల్స్ న్యూస్ ) :**
ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. శనివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నందు "ఇస్మాయిలీ సివిక్" ఆధ్వర్యంలో ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఈ ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఇస్మాయిల్ సివిక్ సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా నిరుపేదలకు వైద్య సేవలు అందిం చేందుకు మరిన్ని శిబిరాలను "ఇస్మాయిలీ సివిక్" ఏర్పాటు చేయాలని, వారికి మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటా యని అన్నారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు పదికి పైగా ఆస్పత్రులు పాల్గొని దాదాపు 400 మంది నిరుపేదలకు తమ వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలి టీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితాశ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు జంధా కుమార్, సంగీతా రెడ్డి, వేణు యాదవ్, ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ అధ్యక్షులు ఇక్బాల్ మందని తదితరులు పాల్గొన్నారు.

# టిమ్స్ ఎల్‌బి నగర్ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆరు నెలల్లోపు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

**మహేశ్వరం :** హైదరాబాద్ నగరానికి నాలుదిక్కులా నిర్మాణంలో ఉన్న టిమ్స్ ఆస్పత్రి భవనాలను ఆరు నెలల్లోపు పూర్తి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆరు నెలల్లోపు ఆస్పత్రులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. టిమ్స్ ఎల్‌బీ నగర్ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వివేకానంద, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి, మాజీ చైర్మన్లు, ఇతర సీనియర్ నాయకులు. వందేళ్ల ముందు చూపు కేసీఆర్ ది అయితే, మంద బుద్ధి కాంగ్రెస్ పార్టీది రెండేళ్లుగా టిమ్స్ ఆస్పత్రులను పడావు పెట్టిన చేతగాని సీఎం రేవంత్ వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ లను పూర్తి చేసి వినియోగంలోకి తేవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్, కేసీఆర్ మీద కక్షతో



ఆసుపత్రులపై పగ పెంచుకోవడం దారుణం ప్రజల ప్రాణాలు కాపాడే ఆసుపత్రులతో రాజకీయాలు చేయడం తగదు డేట్లు, డెడ్‌లైన్లు మారాయి తప్ప పనులు పూర్తి కావడం లేదు బీఆర్ఎస్ మంజూరు చేసిన మహేశ్వరం, కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీలను రద్దు చేయడం దుర్మార్గం బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీది ఒకటో తేదీనే జీతాలు అన్న రేవంత్‌రెడ్డి, 6 నెలలుగా బస్తీ వైద్యులకు, సిబ్బందికి ఎందుకు వేతనాలు చెల్లించలేదు రూ.1400 కోట్లు ఆరోగ్యశ్రీ బకాయిలు పెట్టి, పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు కంటి వెలుగు పథకాన్ని ఎందుకు అమలు చేయడం లేదు బీఆర్ఎస్ పాలనలో పురోగమనం కాంగ్రెస్ పాలనలో తిరోగమనం వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ ఆసుపత్రుల పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేదంటే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని రేవంత్‌రెడ్డిని హెచ్చరిస్తున్నాం.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా గులాబీ జెండా ఎగరాలి - మెతుకు ఆనంద్

**- ఎన్నికలకు వెళ్లే దాహిర్యం కాంగ్రెస్ కు లేదు - కొప్పుల మహేష్ రెడ్డి**
**- స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి ఎంతో కీలకం - పట్నం నరేందర్ రెడ్డి**
**- కాంగ్రెస్ అంటేనే మోసం తాండూరు - పైలెట్ రోహిత్ రెడ్డి**

**పరిగి :** రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా గులాబీ జెండా ఎగిరేలా మనమంతా కృషి చేయాలని వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం పరిగి,కొడంగల్, తాండూర్,మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డి, లతో కలిసి వికారాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య సమావేశం నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్, మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలను నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని, రాత్రిబవంళ్లు కష్టపడి పనిచేస్తేనే మన లక్ష్యాన్ని చేరుకుంటామ న్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మన పార్టీ గెలువకుండా కార్యకర్తల ను ఇబ్బంది పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ ఇబ్బందులకు గురిచేసే అవకాశమున్నదని పేర్కొన్నారు. అయినప్పటికీ మనమంతా ధైర్యం గా ముందుకెళ్లి సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పీటీసీ,ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకోవల్సిన అవసరం ఉందని తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో గోడమీద పిల్లిలా వ్యవహరించే వారికి అవకాశమివ్వొద్దని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబెట్టాలని సూచించారు.

– ఎన్నికలకు వెళ్లే దాహిర్యం కాంగ్రెస్ పార్టీకి లేదు మాజీ



ఎమ్మెల్యే మహేష్ రెడ్డి
కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీనీ సక్రమంగా అమలు చేయలేదని తెలిపారు. ముఖ్యంగా రైతులు యూరియా కోసం అల్లాడుతున్నారని ఒక్క యూరియా బస్తా కోసం రోజుల తరబడి సహకార సంఘాల ఎదుట నిలబడుతున్నారని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, పేర్కొన్నారు. అలాగే, పింఛన్లు పెంచలేదని, రుణమాఫీ చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఈ అవకాశాన్ని మనం అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికలకు వెళ్లే ధైర్యం కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ముందుకెళ్లి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ డ్రామాలాడుతున్నదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ జెండా పట్టుకుని బీజేపీ ఎజెండాను అనుసరిస్తున్నారన్నారు. ప్రధాని మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి చట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారని పేర్కొన్నారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలు చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాయని మండిపడ్డారు.

– స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి ఎంతో కీలకం – పట్నం నరేందర్ రెడ్డి
పార్టీ బలోపేతానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎంతో కీలకం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, అన్నారు. పార్టీ బలోపేతానికి స్థానిక సంస్థల ఎన్నికల విజయం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తే అధికారులు చెప్పుచేతుల్లోకి వస్తారని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో పంతాలకు వెళ్లవద్దని, ప్రజాభిప్రాయం మేరకు అభ్యర్థులను ఎంపిక చేసి వారిని గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదన్నారు. కోర్టు ఆదేశాలతోనే ఎన్నికల నిర్వహణకు ముందుకొచ్చిందని, ఈ ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని, పంతాలకు వెళ్లకుండా పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.

– కాంగ్రెస్ అంటేనే మోసం తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, అన్నారు. ఆ పార్టీ ఎన్నికలకు ముందు అనేక హామీలు గుప్పించిందని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను పూర్తిగా విస్మరించిందన్నారు. అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా.. లేదా అన్న విధంగా పాలన సాగుతున్నదని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి గుణపాఠం తప్పదన్నారు.

# ఘనంగా జేపీసీ రవి కుమార్ జన్మదిన వేడుకలు



**వికారాబాద్ జిల్లా అక్టోబర్ 5 పరిగి :** తెలంగాణ ఉద్యమకారులు పరిగి నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జేపీసీ బి. రవి కుమార్, జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం నాడు పరిగి పట్టణంలోని పరిగి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, తాండూరు మాజీ శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి, పాల్గొని శాలువతో సన్మానించి మాజీ ఎమ్మెల్యేలు, ఇద్దరూ రవికుమార్, కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విదంగా రవి కుమార్, తోటి మిత్రులు, పార్టీ నాయకులు, తన నివాసంలో చోట్ల కేక్ కటింగ్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జన్మదిన వేడుకల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మీది గడ్డ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఎదిరే కృష్ణ, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి రద్దు - జిల్లా కలెక్టర్



**వికారాబాద్ జిల్లా అక్టోబర్ 5 పరిగి :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న జడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలు పూర్తయ్యే వరకు కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నిలిపివేయడం జరుగుతుంది. అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వెల్లడించారు. జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని, జెడ్పిటిసి ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని , ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజలు ఎవ్వరు కూడ రావద్దని తెలిపారు.

ఆదివారం,
అక్టోబర్ 05, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# పార్టీ ఫిరాయింపు కేసు ఎమ్మెల్యేల క్రాస్ ఎగ్జామినేషన్




**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో విచారణలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో(శనివారం) చేపట్టిన విచారణ ముగిసింది. విచారణలో భాగంగా పిటిషనర్ల తరఫున అడ్వకేట్లు ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎదుట ఎమ్మెల్యేలు తమ వాదనలు వినిపించారు. ఇవాళ ఉదయం నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది. ఈ నెల 1వ తేదీన జరగాల్సిన విచారణ వాయిదా పడటంతో.. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు ఇవాళ విచారణకు హాజరయ్యారు.బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. రోజులు గడుస్తున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదంటూ.. బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది తాము పార్టీ మారలేదంటూ అఫిడవిట్ల పూర్వకంగా వివరణ ఇచ్చారు. ఫిర్యాదుదారులు వారికి వ్యతిరేకంగా ఆధారాలు సమర్పించారు. దీనిలో భాగంగా పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. కాగా, విచారణ అనంతరం స్పీకర్ నిర్ణయం తీసుకుంటారా..? లేదా సుప్రీంకోర్టును మరికొంత సమయం కోరుతారా..? అనేది చర్చనీయాంశంగా మారింది.

# పేట్ బషీరాబాద్ కేసు రిమాండ్‌కు విద్యార్థిని పెదనాన్న




**హైదరాబాద్, అక్టోబర్ 4:** నగరంలోని పేట్ బషీరాబాద్ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో మృతురాలి పెదనాన్న శ్రీనివాస్‌ను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఫైనాన్స్ వేధింపులతో పాటు, తమ పెద్దనాన్న శ్రీనివాస్ అప్పు తీర్చాలని వేధిస్తున్నాడని (శుక్రవారం) ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆరు నెలల క్రితమే విద్యార్థిని తండ్రి మరణించాడు. తండ్రి చనిపోయిన తర్వాత 5 స్టార్ ఫైనాన్స్ వాళ్ళు అప్పు చెల్లించాలని పెదనాన్న మీద ఒత్తిడి తీసుకొచ్చారని.. దీంతో పెద్దనాన్న తమను డాక్యుమెంట్ల కోసం వేధిస్తున్నాడంటూ చనిపోయే ముందు మృతురాలు సూసైడ్ నోట్‌లో పేర్కొంది.'రోజూ మా పరువు పోతుంది, అమ్మ ఒక్కతే ఇన్ని అప్పులు చెల్లించలేదు. అందుకే చనిపోతున్నా' అంటూ సూసైడ్ నోట్ రాసింది. లెటర్‌లో పెద్దనాన్నపై ఆరోపణలు చేయడంతో శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# రూ.3600 కోట్ల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు



**హైదరాబాద్:** నగరంలో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. అలానే ప్రభుత్వ స్థలాలను అక్రమార్కుల పాలు కాకుండా సంరక్షిస్తుంది. ప్రభుత్వ స్థలాల్లో ఏవైనా అక్రమ నిర్మాణాలు ఉంటే వాటిని కూల్చి వేస్తోంది. సామాన్యులు, సెలబ్రిటీలు, పేదలు, ధనవంతులు అనే తేడా లేకుండా.. అక్రమ నిర్మాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటుంది. అక్రమ నిర్మాణాలు అని తెలిస్తే.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వాటిని కూల్చి వేస్తోంది. ఈ క్రమంలో తాజాగా హైడ్రా అధికారులు కొండాపూర్‌లో కూల్చి వేతలు చేపట్టారు. 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఉన్న నిర్మాణాలను కూల్చి వేశారు. ఆ వివరాలు. హైడ్రా అధికారులు హైదరాబాద్ , కొండాపూర్‌లో కూల్చి వేతలు మొదలు పెట్టారు. భారీ బందోబస్తు మధ్య.. శనివారం ఉదయం నుంచే నిర్మాణాల కూల్చి వేత మొదలు పెట్టారు. అయితే ఈ స్థలం మీద సుమారు రెండున్నర దశబ్దాలుగా అంటే పాతికేళ్ల నుంచి వివాదం నడుస్తోంది. తాజాగా ఇప్పుడు హైడ్రా అధికారులు ఇదే స్థలంలో ఉన్నబఅక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తున్నారు. మీడియాను అనుమతించకుండా.. పోలీసు బందోబస్తు మధ్యలో కూల్చి వేతలు చేట్టారు. శనివారం ఉదయం నుంచే ఈ కూల్చి వేతలు కొనసాగుతున్నాయి.కొండాపూర్ , సర్వే నెంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. ఈ మొత్తం భూమి 12 మంది రైతుల అధీనంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇది ప్రభుత్వ ఆస్తిగా నిరూపణ అయ్యింది. ఈ స్థలం మొత్తం విలువ సుమారు రూ.3600 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈభూమిపై పాతికేళ్ల నుంచి వివాదం నడుస్తోంది. కొందరు ఈ స్థలాన్ని కబ్జా చేశారు. దీనిపై హైకోర్టుకు కూడా వెళ్లారు. తాజాగా కోర్టు తీర్పు నేపథ్యంలో హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. ఈ ప్రాంతంలో తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని హైడ్రా అధికారులు ఖాళీ చేయించారు. ఈ స్థలం చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు రంగంలోకి దిగింది. కూల్చి వేతల విషయం తెలిసిన స్థానికులు ఇక్కడకు వచ్చి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత 60 ఏళ్లుగా ఈ భూముల తమ ఆధీనంలో ఉన్నాయని రైతులు చెబుతున్నారు.హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్న స్థలానికి.. మీడియాను అనుమతింలేదు పోలీసులు. కూల్చ వేతలు కొనసాగుతున్న స్థలానికి రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను అడ్డుకుంటున్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# టెక్సాస్‌లో కాల్పుల కలకలం తెలుగు వ్యక్తి మృతి



**హైదరాబాద్:** అమెరికాలో దారుణం చోటుచేసుకుంది. డల్లాస్‌లో జరిగిన కాల్పుల్లో 27 ఏళ్ల ఓ తెలుగు యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. గురువారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్‌కు చెందిన పోలె చంద్రశేఖర్ డెంటల్ సర్జరీలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశాడు. ఉన్నత చదువుల కోసం 2023లో అమెరికా వెళ్లాడు. ఆరు నెలల క్రితం మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు.ఉద్యోగం కోసం ఎదురు చూస్తూ ఉన్నాడు. ఓ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పార్ట్‌టైం చేస్తున్నాడు. గురువారం రాత్రి అతడు డ్యూటీలో ఉండగా ఊహించని దారుణం జరిగింది. ఓ వ్యక్తి అకస్మాత్తుగా చంద్రశేఖర్‌పై కాల్పులకు తెగబడ్డాడు. బుల్లెట్ గాయాల కారణంగా చంద్రశేఖర్ చనిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చంద్రశేఖర్ మరణం గురించి తెలిసి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ బిడ్డ మృతదేహాన్ని ఇండియాకు తీసుకు వచ్చేందుకు సాయం చేయాలని మృతుడి తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరారు.స్పందించిన ముఖ్యమంత్రిచంద్రశేఖర్ మరణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో శనివారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'అమెరికాలో దుండగుల కాల్పుల్లో ఎల్బీ నగర్‌కు చెందిన విద్యార్థి పోలే చంద్రశేఖర్ మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను కలిగించింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. చంద్రశేఖర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. భౌతిక కాయాన్ని స్వస్థలానికి తీసుకువచ్చేందుకు.

# అన్ని స్థానాలను గెలిచి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలి




**నల్లగొండ సిటీ, అక్టోబర్ 04 :** బీఆర్ఎస్ పార్టీ పోటీ చేసిన అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను గెలుచుకుని పార్టీ అధినేత కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండలోని కేబీఆర్ క్యాంప్ కార్యాలయంలో కనగల్ మండల జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచుల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కనగల్ మండలంలో 24 గ్రామ పంచాయతీలు, 9 ఎంపీటీసీ స్థానాలను గెలుచుకుని, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాన్ని సైతం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. తిరిగి అదే స్ఫూర్తితో పార్టీ అభ్యర్థులుగా ప్రకటించిన వారి గెలుపు కోసం కష్టపడి పని చేయాలని కోరారు. పార్టీ కార్యకర్తల కోసం తాను ఎంతవరకైనా పోరాడడానికి సిద్ధమన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా, పార్టీకి నమ్మకంగా పనిచేసే వ్యక్తులను, సాధ్యమైనంత వరకు యువకులను అభ్యర్థులుగా ఎంపిక చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. అందుకే ఎన్నికలను వాయిదా వేస్తూ వచ్చిందని, తప్పని పరిస్థితుల్లో కోర్టు ఆదేశాలతో ఎన్నికలు ప్రకటించినప్పటికీ, ఎన్నికలు వాయిదా పడాలనే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్లు తెలిపారు. అందుకే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి మన జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులను గెలిపించుకున్నట్లయితే వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఇది పెద్ద మార్పు కాబోతదన్నారు. ఈ సమావేశంలో కనగల్ సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, మాజీ ఎంపీపీ కరీం పాషా, సీనియర్ నాయకులు గోన రవీందర్‌రావు, మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్య, మాజీ వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్ రావు, మండల కార్యదర్శి జొన్నలగడ్డ శేఖర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కడారి కృష్ణయ్య, హనుమంతు నాయక్, ఎర్రబెల్లి నర్సిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు రేణుక, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కమిటీల సభ్యులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదరాబాద్ జంట జలాశయాలకు మరోసారి భారీగా వరద



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగర శివార్లలో ఉన్న జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు ఎగువ నుంచి భారీగా వరద పోటెత్తింది. దీంతో అధికారులు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో మూసీకి వరద ఉధృతి పెరిగింది. మూసీ నది పరవళ్లు తొక్కుతోంది.ఉస్మాన్ సాగర్(గండిపేట్) 3 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి దిగువకు 920 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఉస్మాన్ సాగర్‌కు 100 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. హిమాయత్ సాగర్ 2 గేట్లను మూడు అడుగుల మేర ఎత్తి 1,017 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అయితే వరద భారీగా ఉన్న నేపథ్యంలో ఉస్మాన్ సాగర్ నుంచి 3 వేల క్యూసెక్కుల వరకు, హిమాయత్ సాగర్ నుంచి 2 వేల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నట్లు జలమండలి అధికారులు పేర్కొన్నారు. అంటే మొత్తంగా మూసీలోకి శనివారం రాత్రి నాటికి 5 వేల క్యూసెక్కుల నీరు విడుదలయ్యే అవకాశం ఉంది.మూసీకి వరద పెరగడంతో.. నది పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. లంగర్ హౌజ్, పురానాపూల్, చాదర్‌ఘాట్, అంబర్‌పేట్, చైతన్యపురితో పాటు తదితర ప్రాంతాల ప్రజలను హెచ్చరిస్తున్నారు.దసరా పండుగకు ముందు.. మూసీకి వరద పోటెత్తడంతో.. నదీ పరివాహక ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఎంజీబీఎస్‌ను కూడా వరద నీరు చుట్టుముట్టింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చాదర్‌ఘాట్, అంబర్‌పేట వద్ద పలు ఇండ్లు వరద నీటిలో మునిగిపోయాయి. ఈ ఘటనల నుంచి తేరుకోక ముందే మళ్లీ మూసీకి వరద పెరగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# కాంగ్రెస్ తప్పుడు నిర్ణయాలతో పేదలకు నష్టం




**హైదరాబాద్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వందేళ్ల ముందు చూపుతో నగరం నలువైపులా నాలుగు టిమ్స్ ఆసుపత్రులు నిర్మించ తలపెట్టారని, ప్రస్తుత ప్రభుత్వం బుద్ధిమాంద్యంతో వాటిని పూర్తి చేయలేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అప్పట్లో టిమ్స్ లతో పాటు, నిమ్స్ రెండు వేల పడకల ఆసుపత్రి నిర్మించాలని శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. గతంలో అనేక ప్రభుత్వాలు పని చేసినా నిజాం కాలంలో కట్టిన గాంధీ, ఉస్మానియా, కింగ్ కోఠి ఆసుపత్రులే ఉన్నాయి.కేసీఆర్ పేదల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు చేరువ చేసేలా నాలుగు టిమ్స్ ఆసుపత్రులు, వరంగల్ హెల్త్ సిటీ పనులను ప్రారంభించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకుల తప్పుడు చర్యల వల్ల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఈరోజు ఎల్‌బీ నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆయనతో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వివేకానంద, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ చైర్మన్లు, ఇతర సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు వెంట ఉన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆస్పత్రుల నిర్మాణానికి నిధులు పూర్తి స్థాయిలో కేటాయించారని, దాదాపు పనులు పూర్తి చేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు ముందుకు పోవడంతో ప్రారంభానికి నోచుకోలేదని హరీశ్‌రావు అన్నారు. సెల్లార్ తో కలుపుకొని ఆరు అంతస్తుల భవనం ఎల్బీ నగర్ టిమ్స్ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. రెండేళ్లలో ఐదు అంతస్తులు మాత్రమే పూర్తి చేశారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉంటే ఈ ఆస్పత్రుల్లో ద్వారా ప్రజలకు సేవలు అంది ఉండేవి అన్నారు. ఎందుకు పనులు నిలుపు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.పది వేలు బెడ్స్ ఉండాలనిరాష్ట్రంలో సూపర్ స్పెషాలిటీలో పది వేల బెడ్స్ ఉండాలని కేసీఆర్ చూశారని హరీశ్‌రావు చెప్పారు. 33 జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ఉండేలా ప్రణాళిక చేశారని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో తమ ప్రభుత్వం మెడికల్ కాలేజీ మంజూరు చేస్తే, జీవో జారీ చేస్తే, దాన్ని ఈ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. మహేశ్వరంలో మెడికల్ కాలేజీ లేకుండా చేశారని, కుత్బుల్లాపూర్ లో మెడికల్ కాలేజీ శాంక్షన్ చేస్తే, దాన్ని టిమ్స్ అల్వాల్ లో కలిపేశారన్నారు. వరంగల్ హెల్త్ సిటీ, హైదరాబాద్ టిమ్స్ ఆసుపత్రులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# వీడిన బాలిక హత్య మిస్టరీ నిందితులుగా తేలిన మేనమామ, అత్త



**హైదరాబాద్:** మాదన్నపేట బాలిక హత్య కేసును పోలీసులు ఛేదించారు. మేనమామ, అత్త కలిసి ఏడేళ్ల బాలికను కిరాతకంగా హత్య చేసినట్లు నిర్ధారించారు. ఇంట్లో అల్లరి చేస్తుందన్న కోపంతో చేతులు, కాళ్లు కట్టేసి వాటర్ ట్యాంక్‌లో పడేసినట్లు పేర్కొన్నారు. నోటికి ప్లాస్టర్ వేసి ఊపిరాడకుండా చేసినట్లు చెప్పారు. బాలిక తల్లితో కొన్నాళ్లుగా ఆస్తి పంపకాల విషయంలో తగాదాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆస్తి పంపకాల విషయంలోని గొడవల కారణంగా హత్య చేసినట్లు స్పష్టం చేశారు.ఈ మేరకు సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ శ్రీకాంత్ మీడియాతో మాట్లాడారు. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 6 బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేసినట్లు పేర్కొన్నారు. బాలిక ఆచూకీ కోసం సీసీ కెమెరాలు, ప్రధాన రహదారులను పరిశీలించామని చెప్పారు. బయటి వాళ్లు కిడ్నాప్ చేసిన ఆనవాళ్లు ఎక్కడా కనిపించలేదని తెలిపారు. బాలిక మృతికి కుటుంబసభ్యులు కారణం కావొచ్చని భావించి అందరినీ విచారణ చేసినట్లు వివరించారు. విచారణలో భాగంగా ఏడేళ్ల బాలికను కిరాతకంగా మేనమామ సమీ అలీ, అత్త యాస్మిన్ బేగం హత్యచేసినట్లు గుర్తించామని చెప్పుకొచ్చారు.సమీ అలీ, యాస్మిన్ బేగం దంపతుల కుమార్తె గతంలో మృతి చెందిందని డీసీపీ తెలిపారు. తమ కూతురి మృతిని తట్టుకోలేక చేతబడి చేశారనే అనుమానంతో ఉన్న అలీ దంపతులు బాలికను హత్య చేశారని పేర్కొన్నారు. అలాగే బాలిక ప్రతి రోజు ఇంట్లో ఆడుకుంటుండడాన్ని నిందితులు జీర్ణించుకోలేక అల్లరి చేస్తుందన్న కోపంతో మరింత కక్ష పెంచుకున్నారని వివరించారు.బాలిక కాళ్లు, చేతులు కట్టేసి వాటర్ ట్యాంక్‌లో మేనమామ పడేశారని, బాలిక నోటికి ప్లాస్టర్ వేసి దుప్పటి కప్పి ఊపిరాడకుండా చేశారని పేర్కొన్నారు. బాలిక తల్లితో కొన్నాళ్లుగా ఆస్తి పంపకాల విషయంలో తగాదాలు ఉన్నాయన్నారు. అవన్నీ మనసులో పెట్టుకుని బాలికను హత్య చేశారని అడిషనల్ డీసీపీ శ్రీకాంత్ స్పష్టం చేశారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన వెల్లడించారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో మద్యం టెండర్లకు స్పందన కరవు




**వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో మద్యం టెండర్లకు స్పందన కరవైంది. జిల్లాలోని 294 మద్యం దుకాణాలకు కేవలం 8 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఈ పరిణామంతో అబ్కారీ శాఖ అధికారులు అవాక్కవుతున్నారు తెలంగాణ రాష్ట్రంలో కొత్త మద్యం షాపులకు సంబంధించి టెండర్ నోటిఫికేషన్‌ను గత నెల 25న జారీ చేసింది. ఇక ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో 59 షాపులకు ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం గమనార్హం.వైన్‌షాపు టెండర్లకు సంబంధించి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అనంతరం 23న డ్రా పద్ధతిన దుకాణాలను ఎంపిక చేయనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న వైన్ షాపులకు రెండేళ్ల గడువు వచ్చే డిసెంబర్‌తో ముగియనుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఒక నెల ముందుగానే అంటే డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు షాపుల నిర్వహణకు నోటిఫికేషన్ జారీచేసింది.

## సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్



**నెల్లూరు, అక్టోబర్ 4:** జిల్లాలోని ముత్తుకూరు మండలం ఏపీ జెన్కో రోడ్డు సెంటర్ నుంచి ముత్తుకూరు వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపాల్గొన్నారు. ఆపై ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేశారు ఎమ్మెల్యే. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ చేసిందని అన్నారు. ఆటో డ్రైవర్ల కొరకు ప్రత్యేకంగా ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 2,651 లబ్ధిదారులకు 3.97 కోట్లు అందించడం జరిగిందన్నారు.వైసీపీ హయాంతో పోలిస్తే పెరిగిన లబ్ధిదారులు జిల్లాలో 18902 మందికి రూ.28.35 కోట్ల లబ్ధి చేకూరిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో కొంత ఆదాయం కోల్పోయిన ఆటోడ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. వైసీపీ పాలనలో కేవలం రూ.10 వేలు చొప్పున 16596 మందికి వాహనమిత్ర పథకం అమలు చేశారన్నారు. అప్పట్లో కేవలం రూ.16.51 కోట్లు అందించగా, ఇప్పుడు రూ.28.35 కోట్లు అందించడం జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.మరోవైపు జిల్లాలోని ఎస్‌బీఎస్ కళ్యాణమండపంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు. జిల్లాలో 17,406 మంది ఆటోలు, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు రూ.26.10 కోట్లు పంపిణీ జరిగిందని మంత్రి ఆనం వెల్లడించారు.

## జగన్ హయాంలో నాపై క్రిమినల్ కేసు అశోక్ గజపతిరాజు ఫైర్



**విజయనగరం , అక్టోబరు4:** గత జగన్ ప్రభుత్వం పై గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత జగన్ ప్రభుత్వానిది విధ్వంస పాలన అని విమర్శించారు. (శనివారం) పైడితల్లి అమ్మవారి పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి అశోక్ గజపతిరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు అశోక్ గజపతి రాజు.వైసీపీ ప్రభుత్వం దేవాలయాలను ధ్వంసం చేసి, భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని ఆక్షేపించారు. వంశపారంపర్య ధర్మకర్తగా తాను రామతీర్థం వెళ్తే తీవ్ర అవమానానికి గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమని తాను ప్రశ్నిస్తే తనపై జగన్ హయాంలో అక్రమ కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. అప్పటి మంత్రుల అడుగులకు మడుగులు ఒత్తుతూ ఈవోలు పనిచేశారని విమర్శించారు. మాన్సాస్ సంస్థ ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని ప్రశ్నిస్తే తనపై క్రిమినల్ కేసు పెట్టారని అశోక్ గజపతిరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## యాగి చేయాలనేదే జగన్ ఆలోచన



**విశాఖపట్నం, అక్టోబర్ 4:** విశాఖ వీఎంఆర్‌డీఏ ఏరినాలో ఆటో డ్రైవర్ల సేవా పథకం కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిపాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సేవా పథకం కింద ఈరోజు రూ. 15000 అందిస్తున్నామని తెలిపారు. ఆటో సోదరులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం 15 వేల రూపాయలను అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే ప్రభుత్వమని స్పష్టం చేశారు. వైసీపీ నేతలకు పీపీకి ప్రైవేట్ పరానికి అర్థం తెలియడం లేదని విమర్శించారు.వైసీపీ ప్రభుత్వంలో కేవలం 18 శాతం మాత్రమే మెడికల్ కాలేజ్ పనులు జరిగాయని.. వాటితో మెడికల్ కాలేజి నిర్వహణ మొదలుపెట్టలేమని చెప్పారు. కేవలం జగన్మోహన్ రెడ్డి ఇంటికే పరిమితం అయిపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి రారని.. ప్రజా సమస్యలు పట్టించుకోరని.. ఏదో రకంగా యాగి చేయాలనే ఆలోచన చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఇప్పటికే ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని.. అయినా వారి మనస్తత్వాలు, వారి వ్యవహారాల ధోరణి మారలేదంటూ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి విమర్శలు గుప్పించారు.

## అన్నదాన కార్యక్రమంలో విషాదం చిన్నారుల మీద పడ్డ గంజి




**విశాఖ :** అన్నదాన కార్యక్రమంలో విషాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి మీద పడి 16 మంది చిన్నారులతో సహా మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన విశాఖలోని జాలరిపేట పిల్లా అప్పమ్మయ్య సంఘం వద్ద చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. శనివారం దుర్గాదేవి మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమానికి పెద్ద ఎత్తున చిన్నారులు, మహిళలు వచ్చారు.ఈ నేపథ్యంలోనే వంట చేస్తున్న ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి 16 మంది చిన్నారులు, మహిళలపై పడింది. ఆ నొప్పి తట్టుకోలేక వారంతా విలవిల్లాడారు. గట్టిగా కేకలు పెట్టారు. అక్కడ ఉన్న వారు వెంటనే గాయపడ్డ వారిని విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పందించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణితో ఫోన్‌లో మాట్లాడారు. ఇక, గాయపడ్డ వారిలో ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి.వారిని ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్నారు. మిగిలిన వారికి ప్రాథమిక చికిత్స అందించి ఇంటికి పంపించాలని వైద్యులు నిర్ణయించారు. ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర గాయపడ్డ చిన్నారులను విశాఖ కేజీహెచ్‌కు వెళ్లి పరామర్శించారు.

## సంక్షేమ పథకాలపై చర్చకు సిద్ధం వైసీపీకి మంత్రి సవాల్



**నంద్యాల, అక్టోబర్ 4:** బనగానపల్లెలో ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దక్షిణా కొరియా పర్యటనకు వెళ్లానని తెలిపారు. దక్షిణ కొరియాలో ప్రముఖ కంపెనీలైన ఎల్జీ, కియా వంటి అనేక కంపెనీలను సందర్శించామన్నారు. పోలవరాన్ని పట్టాలెక్కించి, 2028 ఆగష్టు నాటికి నీళ్లివ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు.సంక్షేమ పథకాలకు సంబంధించి వైసీపీ నేతలతో చర్చకు ఎక్కడైనా సిద్ధమే సవాల్ చేశారు. గత 5 ఏళ్లలో రాజధాని లేని రాష్ట్రంగా వైసీపీ చేస్తే.. నేడు అమరావతిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు మంత్రి. యావత్ దేశం అమరావతి అభివృద్ధి వైపు చూసే పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం %-% అభివృద్ధి సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో అధ్వాన్న, గుంతల రోడ్లతో ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతిని వాటి రిపేర్ల వ్యయం తడిసిమోపెడు అయ్యేదని విమర్శించారు. రాష్ట్రంలో రూ. 4,500 కోట్లతో రహదారుల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నా యని తెలిపారు. బనగానపల్లెలో వీధివీధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు వేస్తున్నామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబు కార్మికుల పక్షపాతి



**తిరుపతి:** నగరంలో 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకంతో చంద్రబాబు ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని మరోసారి రుజువైందని మంత్రి అనగాని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2.90 లక్షల మంది డ్రైవర్లకు రూ.435 కోట్ల అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వాహనమిత్ర పేరుతో కేవలం పదివేలు మాత్రమే ఇచ్చిందన్నారు. కానీ.. కూటమి ప్రభుత్వం రూ.15,000 ఆర్థిక సాయం అందిస్తోందని ధీమా వ్యక్తం చేశారు.గత జగన్ ప్రభుత్వం 260 కోట్ల రూపాయలు వాహనమిత్ర పథకం కోసం ఖర్చు చేస్తే.. కూటమి ప్రభుత్వం 435 కోట్ల రూపాయలు ఇస్తోందని మంత్రి అనగాని తెలిపారు. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఒక చేత్తో పదివేలు ఇస్తూనే.. ఫైన్‌ల ద్వారా 20,000 రూపాయలు దోపిడీ చేసిందని ఆరోపించారు. పెట్రోల్ డీజిల్ ధరలు అమాంతంగా పెంచి జగన్ ప్రభుత్వం ఒక్కో ఆటో డ్రైవర్‌పై ఏడాదికి రూ. 36 వేల భారం మోపిందని విమర్శించారు. అంతే కాకుండా.. ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్లపై విపరీతంగా చలాన్లు రాసి వేధించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు టాక్స్‌లు భారీగా పెంచి ఆటో డ్రైవర్ల రక్తాన్ని జగన్ రెడ్డి జలగలా పీల్చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు వేధింపులు లేవు. రోడ్డు టాక్సులు, గ్రీన్ టాక్సులు లేవని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.మరోవైపు.. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం పెద్ద బొడ్డేపల్లి మార్కెట్ యార్డ్ వద్ద 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సి.ఎం రమేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ఇచ్చిన ఖాకీ చొక్కాలను ధరించి ఆటోల్లో ప్రయాణించారు. ఈ నేపథ్యంలో సి.ఎం రమేష్ నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయం నుంచి బొడ్డేపల్లి మార్కెట్ యార్డ్ వరకు ఆటో నడిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషి



**గుంటూరు జిల్లా, అక్టోబరు4 :** ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఉద్ఘాటించారు. ఆటో డ్రైవర్ ఒక కుటుంబాన్ని ఏ విధంగా సురక్షితంగా ఇంటికి చేరుస్తారో. అలాగే సీఎం చంద్రబాబు ఏపీని కూడా సురక్షితంగా ఉంచుతున్నారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్, పలు కార్పొరేషన్ చైర్మన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మీడియాతో మాట్లాడారు.వైసీపీ ప్రభుత్వంలో రూ.10 వేలు ఇచ్చారు కానీ రోడ్లు గుంతలమయంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వం ఇచ్చే రూ.10 వేలు ఆటో రిపేర్‌కి సరిపోయేవని తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు ఆర్టీవో అధికారులు ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏపీ బడ్జెట్‌లో రూ. 60 వేల కోట్లు సంక్షేమ పథకాలకు తమ ప్రభుత్వం కేటాయిస్తోందని ఉద్ఘాటించారు. గుంటూరు నగరంలో బ్రిడ్జి నిర్మాణాలు జరుగుతున్నాయని.. ట్రాఫిక్ ఇబ్బందులు రానున్న రోజుల్లో ఉండవని వెల్లడించారు. ఆటో డ్రైవర్లకి కొన్ని ప్రాంతాల్లో విశ్రాంతి గదులు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ఇన్సూరెన్స్ కట్టాలని కోరారు. గత జగన్ ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం మధ్య వ్యత్యాసం గుర్తించాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు.చలానా రూపంలో వైసీపీ ప్రభుత్వం నడ్డి విరిచింది: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిముఖ్యమంత్రి చంద్రబాబు ఆటోసోదరులకు పండుగ వాతావరణం తీసుకువచ్చారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఉద్ఘాటించారు. ఆటోడ్రైవర్ల సేవలో పథకంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆటోడ్రైవర్ల కష్టాలని చూసి ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం అమలు సమయంలోనే ఆటో కార్మికులను ఆదుకునే పథకం తెస్తామని సీఎం చంద్రబాబు చెప్పారని.. అనుకున్న విధంగానే అమలు చేశారని నొక్కిచెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకి రూ.10వేలు ఇచ్చి చలానా రూపంలో నడ్డి విరిచిందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం రూ.15వేలు ఇచ్చిందని.... ఆర్టీసీని ప్రక్షాళన చేస్తున్నామని వివరించారు. కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.


## 15 వేలతో ఏం పండుగ చేసుకోవాలి ఆటో డ్రైవర్ల సేవలో స్కీమ్‌పై పేర్ని నాని సెటైర్లు





**విజయవాడ:** విజయవాడలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంపై మాజీ మంత్రి పేర్ని నాని విమర్శలు గుప్పించారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు పండగే పండగ అని డైలాగులు కొడుతు న్నారని తెలిపారు. రూ.15వేలతో ఏం పండుగ చేసుకో వాలని ప్రశ్నించారు. మంగళగిరిలోని వైసీపీ కార్యాలయంలో పేర్ని నాని మాట్లాడుతూ.. అసలు ఈ పథకాన్ని ప్రారంభించినదే వైఎస్ జగన్ అని గుర్తుచేశారు.ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారం భోత్సవంలో పండుగ చేసుకోండి అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారని పేర్ని నాని గుర్తుచేశారు. 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్లు వేశామని గప్పాలు కొడుతున్నారని మండిపడ్డారు. రూ.15వేలతో ఏ పండుగ చేసుకోవాలని నిలదీశారు. ఆటోకు పెండింగ్ చలానాలు ఉంటే డబ్బులివ్వారా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో అందరికీ వేస్తామని చెప్పి.. ఇప్పుడు కొందరికే వేస్తారా అని నిలదీశారు.ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు చంద్రబాబు తూట్లు పొడిచారని పేర్ని నాని విమర్శించారు. మహిళలకు ఫ్రీ బస్సు అని చెప్పి చంద్రబాబు మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికలప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అన్నారని తెలిపారు. కానీ ఇప్పుడు జిల్లా సరిహద్దులు దాటడానికి వీల్లేదని అంటున్నారని మండిపడ్డారు. ఆర్టీసీ డ్రైవర్లకు కూటమి నేతలు ఎన్నో హామీలిచ్చారని.. ఇప్పుడు వాటన్నింటికీ చేతులెత్తేశారని అన్నారు.

## ఆటోల వెనుక కొటేషన్లపై నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు




**విజయవాడ:** ఆటోల వెనుక ఉండే కొటేషన్లపై ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పుడూ ఆటోల వెనుక ఉండే కొటేషన్లను చదువుతుంటానని చెప్పారు. అవి చదువు తుంటే వారి మనసు ఏంటో అర్థమవుతుందని అన్నారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. ఆటోల వెనుక ఉన్న కొటేషన్లు చదువుతుంటానని తెలిపారు. అలాగే తనకు నచ్చిన కొన్ని కొటేషన్లను తెలిపారు. ' వర్షం ఎలా వస్తుందని పిల్లలు అడిగితే దేవుడు కురిపిస్తాడు అని చెప్పొద్దు.. మొక్క నాటితే దానివల్ల వర్షం కురుస్తుందని చెప్పండి' అని ఒక కొటేషన్ చదివానని తెలిపారు. ఆ కొటేషన్ ద్వారా ప్రకృతిపై ప్రేమను పెంపొందించేందుకు తనవంతు ప్రయత్నం చేశాడని తెలిపారు. 'అందరూ బాగుండాలి.. అందులో నేనుండాలి', 'జర భద్రం భయ్యా.. మనందరం చల్లగా ఇంటికెళ్లాలి' అనే కొటేషన్లు కూడా సమాజం పట్ల వారి బాధ్యతను తెలుపుతున్నాయని అన్నారు. ఇక కొన్ని కామెడీ కొటేషన్లను కూడా తాను చదివానని తెలిపారు. ' అప్పు చేసి కొన్నా.. నన్ను చూసి ఏడవద్దు', ' హాయ్ అని ఆశపెట్టొద్దు.. బాయ్ అని బాధ పెట్టొద్దు' అనే కొటేషన్లు తనకు నవ్వు తెప్పించాయని పేర్కొన్నారు. ఇక ఆటో డ్రైవర్లు సమాజం పట్ల ఎంతో బాధ్యతతో ఉంటారని.. ఎవరైనా ఆటోలో ఏదైనా మరిచిపోతే పోలీసులకు అప్పగిస్తారని తెలిపారు.యువగళం పాదయాత్ర సమయంలో ఆటో డ్రైవర్లతో తాను ప్రత్యేకంగా మాట్లాడానని చంద్రబాబు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం స్త్రీ శక్తి పథకం అమలు సమయంలో ఆటో డ్రైవర్ల గురించి ఆలోచన చేశామని తెలిపారు. ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తే ఆటో డ్రైవర్ల ఉపాధికి ఇబ్బంది అవుతుందని చర్చించామని పేర్కొన్నారు. కేబినెట్ మీటింగ్‌లో ఆటో డ్రైవర్ల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ క్రమంలోనే ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారం భిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పథకం కింద ఒక్కో ఆటో డ్రైవర్ కు ఏటా రూ.15వేలు ఇస్తున్నామని చెప్పారు. ఈ పథకం కోసం రూ.436 కోట్లు ఖర్చవుతుందని.. ప్రభుత్వానికి భారమే అయి నప్పటికీ.. తమ ప్రభుత్వం ఆనందంగా మోస్తుందని తెలిపా రు.వైసీపీ ప్రభుత్వంలో వారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. గతంలో కుడి చేత్తో రూ.10వేలు ఇచ్చి.. గ్రీన్ ట్యాక్స్ పేరుతో రూ.20వేలు లాగేసేవారని విమర్శించారు. గుంతల రోడ్లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని చెప్పారు. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ముందుకొచ్చామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాగానే గ్రీన్ ట్యాక్స్ తగ్గించామని తెలిపారు. రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టి గుంతలు మరమ్మతులు చేశామని పేర్కొన్నారు. పేదవాడి కారు ఆటో.. చిన్న పిల్లలు స్కూలుకు వెళ్లేది ఆటోలోనే.. బస్సు, రైలు ఎక్కాలన్నా ఉండాల్సింది ఆటోలే అని నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.

# కరూర్ ఘటనపై నివేదిక వెల్లడించండి

## - సీఎంకు బీజేపీ నిజ నిర్ధారణ కమిటీ లేఖ



**చెన్నై:** కరూర్‌లో తమిళ గ వెట్రి కళగం (టీవీకే) రాజకీయ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాటపై పూర్తిస్థాయి నివేదికను బహిర్గతం చేయాలని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ భారతీయ జనతా పార్టీ ఏర్పాటు చేసిన ఎంపీల నిజనిర్ధారణ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ కమిటీ సీఎంకు శుక్రవారం లేఖ రాసింది. టీవీకే అధ్యక్షుడు విజయ్ గత శనివారం కరూర్‌లో చేపట్టిన రోడ్‌షోలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతిచెందగా, మరో 110 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కరూర్ ఘటనపై పరిశీలించి నివేదిక ఇవ్వాలని కేంద్రమాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ నేతృత్వంలో ఎంపీల బృందాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నియమించారు. ఎంపీలు హేమమాలిని, తేజశ్వి సూర్య, బ్రిజ్‌లాల్, శ్రీకాంత్ షిండే (శివసేన), అపరాజిత సారంగి, రేఖాశర్మ, పుట్టా మహేశ్‌కుమార్ (టీడీపీ)తో ఏర్పాటైన ప్రత్యేక బృందం కరూర్‌లో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చింది. కరూర్‌లో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కూడా ఈ ఎంపీల బృందం పరామర్శించింది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితర ఉన్నతాధికారులతో సమావేశమైంది. ఈ కమిటీకి సారథ్య వహించిన ఎంపీ అనురాగ్ ఠాకూర్ సీఎం స్టాలిన్‌కు రాసిన లేఖలో వివరాలిలా ఉన్నాయి. ఎన్‌డీఏ కూటమి తరపున ఎనిమిది మంది ఎంపీల బృందం తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించి, బాధిత కుటుంబాలను కలుసుకున్నామని, ఈ దుర్ఘటనపై అన్ని వైపుల నుంచి సందేహాలు వస్తున్నాయన్నాని ఆ లేఖలో పేర్కొంది. తొక్కిసలాట ఘటనలో డీఎంకేనే ఇరుకున పెట్టాలని టీవీకేకి కమలం పార్టీ నేతలు సూచించినట్లు సమాచారం. అంతేకాదు, తొక్కిసలాట సంక్షోభం నుంచి బయటపడేందుకు ఓపికగా ముందుకు వెళ్లాలని కూడా సూచించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే, రాష్ట్రంలో ఏఐఏడీఎంకేతో పొత్తులో ఉన్న బీజేపీ ఆ పొత్తు దెబ్బతినకుండా జాగ్రత్తగా ముందుకు వెళ్తోంది. బీజేపీతోపాటూ కాంగ్రెస్ కూడా టీవీకేని సంప్రదించినట్లు తెలిసింది. డీఎంకే, ఏఐఏడీఎంకే ఆధిపత్యం వహిస్తున్న తమిళ రాజకీయాల్లో తమ ముద్ర వేసుకునేందుకు జాతీయ పార్టీలు కరూర్ ఘటనను ఓ అవకాశంగా భావిస్తున్నాయనడానికి ఇది నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక వచ్చే ఎన్నికల్లో టీవీకే ఒంటరిగానే పోటీ చేస్తుందని విజయ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, తాజా పరిస్థితుల్లో ఆయన తన వ్యూహాలు మార్చుకునే అవకాశం లేకపోలేదు. అయితే, ముఖ్యమంత్రిగా ఈ ఘటనకు నైతిక బాధ్యత వహించడంతో పాటు ఈ విషాదకర ఘటనకు మూల కారణాలపై వెల్లడించేలా అధికారులను ఆదేశించాలని కోరింది. "కరూర్ దుర్ఘటనకు మూల కారణాలు ఏంటి? ఇంత భారీస్థాయిలో గుమిగూడటానికి కారణమేంటి? ఈ సమావేశం ప్రారంభంకావడానికి ముందు, వెనుక చేపట్టిన ముందస్తు చర్యలు ఏంటి? ఇలాంటి ఘటనలు భవిష్యత్‌లో పునరావృత్తం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోదలచారు" అని లేఖలో పేర్కొంది. ఈ నివేదికను ప్రజలు కూడా తెలుసుకునేలా విడుదల చేయాలని కోరింది.

# రాజకీయాల్లో నెగ్గుకు రావడం అంత సులభం కాదు.




**చెన్నై:** వెండి తెరపై నటించినంతగా రాజకీయాల్లో నటించడం సులభం కాదని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్‌ను ఉద్దేశించి అసెంబ్లీ స్పీకర్ అప్పావువ్యాఖ్యానించారు. తిరునల్వేలిలో శుక్రవారం డీఎంకే కూటమి నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ, కరూర్‌లో గత శనివారం 19 అడుగుల వెడల్పు రోడ్డులో 12 అడుగుల వెడల్పు కలిగిన వాహనంలో నిల్చుని విజయ్ రోడ్‌షో నిర్వహించడం వల్లే తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు గాల్లో కలిశాయని,దీనికి ఆయనే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విజయ్ ఏడు నిమిషాల షూటింగ్ ముగించుకుని ప్రాణాలు కోల్పోయిన వారి గురించి పట్టించుకోకుండా వెంటనే ప్రత్యేక విమానంలో చెన్నైకి పారిపోయారని, అయితే ముఖ్యమంత్రి స్టాలిన్‌కరూర్ దుర్ఘటన సమాచారం తెలిసిన వెంటనే రాత్రికి రాత్రే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శించి ఓదార్చారని, మృతులకు అంజలి ఘటించారని,అక్కడే ఉండి సంబంధిత శాఖ మంత్రులు, అధికారులతో జాప్యం లేకుండా సహాయ కార్యక్రమాలు చేయించారన్నారు. తన రోడ్‌షోలో తొక్కిసలాటలో మృతిచెందిన వారి బంధువులను, క్షతగాత్రులను పరామర్శించకుండా వెళ్లిన విజయ్ రాజకీయ అజ్ఞాని అని, ఆయనకు ఆర్ఎస్ఎస్, బీజేపీ పెద్దల అండదండలున్నాయని స్పీకర్ విమర్శించారు.

# ఎన్నికల సన్నద్ధతను సమీక్షించిన ఈసీ 12 రాజకీయ పార్టీలతో భేటీ




**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఎన్నికల సన్నద్ధతపై రెండ్రోజుల పాటు అధికారులతో సమీక్షించేందుకు ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, ఎస్ఎస్ సంధు శనివారం ఉదయం పాట్నా చేరుకున్నారు. తాజ్ హోటల్‌లో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్నారు. 12 పార్టీల ప్రతినిధులతో. సీఈసీ జ్ఞానేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈసీఐ సీనియర్ అధికారులు, బిహార్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వినోద్ గుంజ్యాల్ పాల్గొన్నారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన 12 రాజకీయల పార్టీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణపై వారి అభిప్రాయలను ఈసీఐ అడిగి తెలుసుకున్నారు. ఒకే విడతలో ఎన్నికలకు జేడీయూ విజ్ఞప్తిరాష్ట్రంలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని తాము కోరినట్టు జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝా తెలిపారు. బిహార్‌లో శాంతిభద్రతల సమస్య కానీ, నక్సల్స్ సమస్య కానీ లేవనీ, మహారాష్ట్రలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించిన తరహాలోనే బిహార్‌లోనూ ఎన్నికలు నిర్వహించాలని సమావేశంలో కోరామన్నారు. కాగా, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ సహకారం అందించాలని అఖిలపక్ష సమావేశంలో ఎన్నికల కమిషన్ కోరింది. మతసామరస్యం, పరస్పర గౌరవం చాటుకుంటూ ఎన్నికల పండుగలో పాల్గొనాలని, ప్రతి బూత్‌లోనూ పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించింది. ఓటర్ల జాబితా సవరణకు కమిషన్ తీసుకున్న చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు గరిష్ఠ ఓటర్ల సంఖ్య 1,200గా కమిషన్ నిర్ణయించడాన్ని స్వాగతించారు. ఛాత్ పండుగ పూర్తయిన తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, ఇందువల్ల ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని కమిషన్‌కు తెలిపారు. సాధ్యమైనంత తక్కువ విడతల్లో ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఈనెల 6 లేదా 7వ తేదీన ఎన్నికల కమిషన్ అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి

# దేశ పౌరుల రక్షణ కోసం భారత్ ఏ హద్దులనైనా మీరుతుంది



**న్యూ ఢిల్లీ :** పాకిస్థాన్ ను ఉద్దేశించి భారత రక్షణ మంత్రిరాజ్‌నాథ్ సింగ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశ పౌరుల రక్షణ కోసం భారత్ ఏ హద్దులనైనా మీరుతుందని ఆయన గట్టిగా చెప్పారు. దేశ పౌరుల భద్రతకు, దేశ సమగ్రతకు ముప్పు పొంచి ఉంటే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకు దిగుతామో ఇప్పటికే నిరూపించామని అన్నారు. 2016 సర్జికల్ స్ట్రైక్, 2019 బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్, ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సింధూర్ అందుకు నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించినకార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాకిస్థాన్ భూభాగంలో భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేసినప్పుడు తాము మతం చూడలేదని, కానీ పహల్గాంలో పౌరులను మతం అడిగి చంపారని రాజ్‌నాథ్ మండిపడ్డారు. తమ ప్రభుత్వం పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుందని, సైన్యం జోలికిగానీ, సాధారణ పౌరుల జోలికిగానీ వెళ్లలేదని రాజ్‌నాథ్ చెప్పారు. మేం ఆ పని చేయాలనుకుంటే ఎప్పుడో చేసేవాళ్లమని, కానీ తాము అలా చేయలేదని అన్నారు.

# పిల్లల ప్రాణాలు తీస్తున్న దగ్గు మందు రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో కలకలం





**జైపూర్, అక్టోబర్ 4:** రాజస్థాన్‌లో దగ్గు మందు సిరప్ తాగిన మరో ముగ్గురు పిల్లలు మరణించడం కలకలం రేపుతోంది. సికార్ జిల్లాలో డెక్స్ట్రోమెథార్ఫాన్ లిప్యుట్ కలిగి ఉన్న కాఫ్ సిరప్ తాగిన పిల్లలు తీవ్ర అస్వస్థతకు గురై ఐసీయూలో చేరారు. వీరిలో మొత్తం ముగ్గురు పిల్లలు మరణించగా, మరో ఇద్దరు చికిత్స పొందుతున్నారు. అటు మధ్యప్రదేశ్‌లో తొమ్మిది మరణాలతో కలిపి మొత్తం 11 మంది పిల్లలు బలయ్యారు. దీంతో రాజస్థాన్ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది. మందుల నాణ్యతా ప్రమాణాల విషయంలో అలసత్వం చూపారనే కారణంపై డ్రగ్ కంట్రోలర్ రాజారాం శర్మను విధుల నుంచి సస్పెండ్ చేసింది. జైపూర్‌కు చెందిన కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసిన 19 మందులు, ముఖ్యంగా డెక్స్ట్రోమెథార్ఫాన్ కలిగి ఉన్న కాఫ్ సిరప్‌ల పంపిణీని పూర్తిగా ఆపేసింది. 2012 నుంచి 10,000కి పైగా శాంపిల్స్ పరీక్షించగా 42 మందుల నాణ్యత ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నాయని ఎండీ పుఖ్రాజ్ సేన్ తెలిపారు. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ ఈ అంశంపై హైలెవల్ ఇన్వెస్టిగేషన్‌కు ఆదేశాలు జారీ చేశారు. మందుల నాణ్యతపై ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ రూల్స్ ప్రకారం పిల్లలు, గర్భిణులకు సంబంధించి ప్రమాదకర మందుల వార్నింగ్ లేబుల్స్ తప్పనిసరి చేశారు. అటు, కేంద్రం 2021 అడ్వైజరీ ప్రకారం 4 ఏళ్ల లోపు పిల్లలకు డెక్స్ట్రోమెథార్ఫాన్ ఇవ్వొద్దని పునరుద్ఘాటించింది తమిళనాడులో కోల్డ్రిఫ్ కాఫ్ సిరప్‌లో డయిథైలీన్ గ్లైకాల్‌కలుపుతున్నారని ల్యాబ్ టెస్టులు నిర్ధారించాయి. దీంతో కంచీపురంలోని శ్రేసన్ ఫార్మా ప్రొడక్షన్‌ను ఆపేసి, లైసెన్స్ రద్దు చేసేందుకు షో-కాజ్ నోటీసు జారీ చేశారు. ఈ సిరప్ మధ్యప్రదేశ్, రాజస్థాన్‌కు సరఫరా అయినట్టు నిర్ధారించారు.

# రాసిపెట్టుకోండి 210 స్థానాల్లో గెలుపు మాదే



**చెన్నై:** రాష్ట్రప్రజల అండదండలతో వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో 210 స్థానాల్లో ఘన విజయం సాధించి అధికారం చేపడతామని మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యద ర్శి, ప్రతిపక్షనేత ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) ధీమా వ్యక్తం చేశారు. 'మక్కలై కాప్పోం-తమిళగత్తై మీడ్పోం' అనే నినాదంతో ఈపీఎస్ చేపట్టిన ప్రచారయాత్ర శుక్రవారం ధర్మపురి నియో జకవర్గానికి చేరుకుంది. ఈపీఎసకు రోడ్డు పొడవునా ఎన్డీయే కూటమి తరుపున స్వాగతం పలుకుతూ, ఫ్లెక్సీలు, బ్యానర్లు, తోరణాలు ఏర్పాటు చేశారు. ఇందులో విశేషమేమిటంటే పాలక్కోడు ప్రాంతంలో ఈపీఎసను స్వాగతిస్తూ టీవీకే యువజన విభాగం కారిమంగళం ఆర్గనైజర్ టి.సెల్వం ఏర్పాటు చేసిన బ్యానర్ అందరినీ ఆకట్టుకుంది. అనంతరం ఆయన రోడ్‌షోలో పాల్గొని కరూర్ మృతులకు సంతాపం తెలుపుతూ రెండు నిమి షాలు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ, డీఎంకే ప్రభుత్వం ప్రజలకు రక్షణ కల్పించడంలో నిర్లక్ష్య ం వహిస్తోందని, ప్రతిపక్షాల బహిరంగ సభలు, రోడ్‌షోలు, ఊరేగింపు, ర్యాలీ తదితర కార్యక్రమాలకు పోలీస్ భద్రత ఏర్పా టు చేయాలని, అయితే కరూర్‌లో భద్రతా ఏర్పాట్లు అంతంత మాత్రమే కావడంతో తొక్కిసలాటకు దారితీసి, 41 మంది ప్రాణా లు కోల్పోయారన్నారు. అధికారాన్ని తమ చేతుల్లో ఉంచుకున్న డీఎంకే ఇతరులపై నిందమోపడం సరికాదని, ఇకనైనా బహిరం గ సభలకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించాలని డిమాండ్ చేశాం ౕ. ఇటీవల కాలంగా బాటిల్‌కు రూ.10 పాట వింటుంటే మాజీమంత్రి సెంథిల్‌బాలాజీ ఎందుకు ఆందోళనకు గురవ ౖతున్నారో అర్థంకావడం లేదని, కరూర్ ఘటన తర్వాత ఆయన మాటల్లో స్పష్టతలేదన్నారు. డీఎంకే కూటమిలో భాగస్వామ్యం వహిస్తున్న పార్టీలు కరూర్ ఘటనపై అధికార పార్టీకి తొత్తు లుగా వ్యవహరిస్తున్నారని, డీపీఐ నేత తిరుమా వళవన్ మనస్సా క్షిలేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. అన్నాడీఎంకే ప్రభుత్వ హయా ంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డీఎంకేకు రెండుసార్లు కరూర్ సమీపంలో ఉన్న రౌంటానాలో బహిరంగ సభ జరుపుకునేందుకు అనుమతులిచ్చామని, ఆ స్థలాన్ని ఈ ప్రభుత్వం ప్రతిపక్షాల సభలకు కేటాయించడంలేదని మండిపడ్డారు. ధర్మపురి జిల్లాలో అన్నాడీఎంకే ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, శేషంపట్టి నుంచి ధర్మపురి వరకు అవుటర్ రింగురోడ్డు ఏర్పాటు చేశామని, అయితే ఈ నాలుగున్నరేళ్ల డీఎంకే పాలనలో జిల్లాకు చెప్పుదగ్గస్థాయిలో పథకాలు తీసుకురాకపోగా, అన్నాడీఎంకే పథకాలను పక్కనబెట్టారని ఈపీఎస్ ధ్వజమెత్తారు.

# మాట్లాడటానికి ఇంకేం లేదు మావోయిస్టులు లొంగిపోవాల్సిందే : అమిత్ షా



**న్యూ ఢిల్లీ ::** కేంద్రం ప్రభుత్వ ఒత్తిడి నేపథ్యంలో ఆయుధాలు వదిలేసి చర్చ లకు వచ్చే విషయంలో మావోయిస్టుల లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎలాంటి చర్చలు జరపదని, వాళ్లు ఆయుధాలు వదిలేసి లొంగిపోవాల్సిందేనని వ్యాఖ్యానించారు. లొంగిపోయేందు కు మావోయిస్టులు ముందుకు వస్తే తాము స్వాగతిస్తామని హోంమంత్రి అన్నారు. లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని, పునరా వాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి.. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని చెప్పారు. తమతో చర్చలు జరపాలని మావోయిస్టులు ప్రభుత్వాన్ని కోరుతు న్నారని ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని హోంమ ంత్రి వ్యాఖ్యానించారు. ఆర్జేడీ ఆటవిక పాలన కారణంగా బీహార్ యువత వలసలు వెళ్లాల్సి వస్తోందని ప్రధాని విమర్శించారు. ఆర్జేడీ హయాంలో విద్యావ్యవస్థ నిరాధరణకు గురైందన్నారు. పిల్లలకు సరైన విద్యావశాలు దొరకలేదని ఆరోపించారు. అభివృద్ధి లేకపోవడంతో పేదరికంలో ఉన్న పేరెంట్స్ పిల్లలను బడులకు బదులుగా పనులకు బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడా నికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ ం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతాదళాలు తగిన సమాధానం ఇస్తాయని ఆయన హెచ్చరించారు.

# నక్సల్స్ బెదిరింపులతో ఒకప్పుడు ఓటింగ్‌కు దూరం



**బిహార్:** బిహార్‌గయా జిల్లాలోని బారాచట్టి నియోజకవర్గం దాదాపు రెండున్నర దశాబ్దాలు నక్సలైట్ల గుప్పిట్లో ఉంది. ప్రతీసారి అసెంబ్లీ ఎన్నికలకు ముందు బారాచట్టిలో పోలింగ్?ను బహిష్కరించాలని నక్సలైట్లు ఆదేశించేవారు. ఈ భయంతో ప్రజలు కూడా ఓటేయడానికి ముందుకొచ్చేవారు కాదు. అందుకు కారణం తమ ఆదేశాలను ధిక్కరించవారిని నక్సలైట్లు చంపేసేవారు. గత కొన్నేళ్లుగా భద్రతా దళాల ఆపరేషన్లు, నిఘాతో బారాచట్టిలో పరిస్థితులు మారాయి. ఇప్పుడు ప్రజలు ఓటేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలో నక్సలైట్ల నుంచి విముక్తి పొందిన తర్వాత బారాచట్టి ప్రజలు ఏమంటున్నారు? ఎన్నికల ప్రచారం ఎలా జరుగుతోంది? తదితర విషయాలు తెలుసుకుందాం. నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా బారాచట్టిగయా జిల్లాలోని బారాచట్టి అసెంబ్లీ నియోజకవర్గం పొరుగు రాష్ట్రమైన ఝార్ఖండ్ సరిహద్దులో ఉంది. ఈ ప్రాంతంలో నక్సల్స్ ప్రాబల్యం ఎక్కువ. అందుకే ఎన్నికల పోలింగ్?ను బహిష్కరిం చమని ప్రజలను నక్సల్స్ ఆదేశించేవారు. లేదంటే తమకు ఇష్టమైన నాయకుడికే ఓటేయమని బెదిరించేవారు. రాజకీయ పార్టీల నాయకులను సైతం ప్రచారానికి రాకుండా అడ్డుకునేవారు. కానీ నేడు ఆ పరిస్థితి మారింది. అందుకు ముఖ్య కారణం భద్రతా బలగాలు. నక్సలైట్లను అడ్డుకోవడం భద్రతా బలగాలు సఫలీకృ తం అవ్వడంతో బారాచట్టి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి సిద్ధమవుతున్నారు. కాగా బారాచట్టి నియోజకవర్గ పరిధిలో పాట్లుకా, ఝుంజ్, బీబీ పెసర, శివగంజ్ సహా మరికొన్ని గ్రామాలు ఉన్నాయి. ఓటేసేందుకు ఉత్సాహంగా ఓటర్లుత్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఎమ్మెల్యేను ఎన్నుకునేందుకు బారాచట్టి ప్రాంతవాసులు ఉత్సాహంగా ఉన్నారు. అలాగే తమ ప్రాంత సమస్యలను ఎన్నికల ప్రచారానికి వచ్చే నాయకులకు చెప్పుకునేందుకు సిద్ధమవుతున్నారు. తమ ప్రాంతంలో అభివృద్ధి ప్రధాన సమస్య అని ఝుంజ్ గ్రామానికి చెందిన రామావతార్ మాంఝీ తెలిపాడు. అయితే 1990-2015 ఎన్నికల వరకు, ఈ ప్రాంతంలోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఓటేయడానికి కూడా భయపడేవారని గుర్తు చేసుకున్నాడు. "బారాచట్టి నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థులు ఈ ప్రాంతంలోకి ప్రవేశించడానికి కూడా ధైర్యం చేయలేదు. కానీ ప్రస్తుతం పరిస్థితి మారింది. ఈసారి ప్రజలు ఎటువంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. ఇక్కడ పేదరికం కారణంగా, చాలా కుటుంబాలకు విద్య ప్రాధాన్యత కాదు. పిల్లలను పనిలో పెట్టడం ద్వారా రోజువారీ ఆదాయం సంపాదిస్తారు. ఇక్కడ మొత్తం ఎస్సీ జనాభాలో దాదాపు 55.60 శాతం మంది చమర్ (రవిదాస్) కులస్థులు, 30.35 శాతం మంది దుసాద్ (పాసవాన్), 5.8 శాతం మంది ముసాహర్ కులస్థులు ఉన్నారు" అని మాంఝీ వెల్లడించాడు.

# ప్రధాని మోదీని ప్రశంసల్లో ముంచెత్తిన అమెరికన్




**అమెరిక:** ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఓ అమెరికన్ ప్రశంసల్లో ముంచెత్తాడు. భారత్ తనకు ఐదేళ్ల వీసా ఇచ్చిందని చూపుతూ మోదీని మెచ్చుకున్నాడు. ఈ మేరకు అతను తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టాడు. ఆ పోస్టు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ పోస్టుపై నెటిజన్‌ల నుంచి రకరకాల స్పందనలు వస్తున్నాయి. అమెరికాకు చెందిన క్లార్ ఆంథోనీ లూయిస్ . భారత్ తనకిచ్చిన ఐదేళ్ల విసాను చూపుతూ దిగిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఆ ఫొటోకు క్యాప్షన్‌గా ప్రధాని మోదీపై ప్రశంసలను పెట్టారు. భారత ప్రధాని నరేంద్రమోదీ విదేశీ ప్రతిభకు ద్వారాలు తెరిచారని, కానీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాత్రం విదేశీ ప్రతిభను దేశం నుంచి వెల్లగొడుతున్నారని క్లార్ విమర్శించారు. చేయడానికి, భారత్‌లో అమ్ముకోవడానికి కూడా అనుమతి ఇస్తుంది. క్లార్ ఆంథోనికి భారత్ ఇచ్చింది ఇలాంటి లాంగ్ టర్మ్ వీసానే.

# కరూర్ లాంటి ఘటనలు ఆపలేమా



దేశంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలు నానాటికీ శృతి మించుతున్నాయి. ప్రజల ప్రాణాలంటే లెక్క లేకుండా పోయింది. ప్రజలను ఏమార్చడం, సెంటిమెంట్లను రెచ్చగొట్టడం, అధికారం సంపాదించడం అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల విన్యాసాలు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టు సిట్‌ను వేసింది. దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికి తీసినా అందుకు కారకులైన ఆ పార్టీ వారిమీద ఎలాంటి చర్యలు ఉంటాయన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో ఇలాంటి ఘటనలు చూశాం. ఎపిలో చంద్రబాబు హయాంలో గోదావరి పుష్కరాల సందర్భంగా పదుల సంఖ్యలో చనిపోయారు. జగన్ మొన్నటికి మొన్నర్యాలీలో ఒకరిద్దరు చనిపోయారు. రాజకీయ నేతల హత్యలుగా వీటిని పరిగణించి చర్యలు తీసుకుని ఉంటే కరూర్ ఘటన జరిగివుండేది కాదు. భారీగా బహిరంగ సభలు నిర్వహించడం, ర్యాలీలు చేపట్టడం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయి. అయినా ఆయా పార్ఈల నేతల్ల్లో కించిత్తు కూడా పశ్చాత్తాపం లేదు. తమిళనాడు కరూర్‌లో టివికె నాయకుడు, సినీ నటుడు విజయ్ సభలో చోటుచేసుకున్న మహా విషాదం మాటలకందనిది. నిర్వాహకుల భద్రతా లోపాలే తొక్కిసలాటగా మారి 41 మంది ప్రాణాలను బలిగొనడం ఏమాత్రం క్షంతవ్యం కాదు. ఇలాంటి ర్యాలీలు చేపట్టి ఏం ఉద్ధరిస్తారన్నది ప్రజలు కూడా ఆలోచించాలి. వీరంతా మన ఓట్లను కొల్లగొట్టే యంత్రాలని గుర్తించాలి. మనదగ్గర ఓటు ఆయుధం ఉందని గుర్తించి మసలుకోవాలి. నటుడు విజయ్‌ను చూడడానికి వచ్చిన 41మంది చనిపోతే ఆ కుటుంబాలు ఏం కావాలి. తీవ్రంగా గాయపడిన 80 మందిలో ఐదుగురి పరిస్థితి నేటికీ విషమంగానే ఉంది. ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన వారంతా అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారే. వారిని ఆదుకునేందుకు ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పడం లేదు. వారి కుటుంబాలకు భరోసా ఎవరు ఇస్తారో చెప్పడం లేదు. పోలీసులు ఇలాంటి ర్యాలీలకు అనుమతి ఇచ్చేముందు ఎందుకు ఆలోచించరన్నది కూడా ముఖ్యమే. హీరో విజయ్ వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల కోసం ఈ నెల 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీకెండ్ రోడ్ షోలు ప్రారంభించారు. విజయ్ ను చూసేందుకు అత్యధిక సంఖ్యలో సభలకు తరలివస్తున్నారు. వారికి తగిన భద్రత కల్పించడం, వారు ఇళ్లకు క్షేమంగా చేరుకునేలా ఏర్పాట్లు చేయడం నిర్వాహకుల బాధ్యత. అలాంటి బాధ్యతలను గాలికి వదిలేయడంతో తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తమ పార్టీపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారంటూ టివికె పార్టీ చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందుకంటే ఇలాంటి ర్యాలీలు నిర్వహించి ఏం చేస్తారన్నది చెప్పాలి. తగిన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ఆస్తుల విధ్వంసం చేస్తున్న వారిపై నిర్వాహకులకు నియంత్రణ ఉండటం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం మద్రాసు హైకోర్టులో నాలుగు రోజుల క్రితమే వాదనలు వినిపించాయి. ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా సభల నిర్వాహకుల నుంచి డిపాజిట్లు వసూలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. బహిరంగ సభలు, ఊరేగింపులు తదితర సందర్భాల్లో మార్గదర్శకాలపై నివేదిక సమర్పించాలంటూ ధర్మాసనం ఆదేశించినా, సరైన జాగ్రత్తలు తీసుకోలేదనడానికి కరూర్ ఉదంతమే సాక్ష్యం. కరూరులో అభిమానులు రాత్రి 7.30 గంటలకు విజయ్ వచ్చేవరకూ ఎండలో, కనీసం తాగునీళ్లిచ్చే దిక్కులేక, ఆహారం లేక అలమటించాల్సి వచ్చింది. 10 వేల మంది సభకు వస్తారని నిర్వాహకులు అనుమతి తీసుకుని, 30 వేల మందికిపైనే మూడు జిల్లాల నుంచి సమీకరించారు. విజయ్ ను దగ్గర నుంచి చూడాలంటూ కొందరు అభిమానులు చెట్టు ఎక్కగా, ఆ చెట్టు కొమ్మ విరిగిపడటమే తొక్కిసలాటకు కారణమని చెబుతున్నారు. నీరసంగా ఉన్న అభిమానుల కోసం విజరు తన కాన్వాయ్ నుంచి నీళ్ల సీసాలు విసరడం, కొందరు అత్యుత్సాహంతో కాన్వాయ్ వద్దకు తోసుకెళ్లడమూ గందరగోళానికి కారణమైందంటున్నారు. భారీ సంఖ్యలో అభిమానులు చేరుకోవడం, నిర్వాహకులు, స్థానిక అధికారుల మధ్య గందరగోళం, నిర్వహణాలోపమే ఘటనకు ప్రధాన కారణం. వెనువెంటనే సంఘటనా స్థలానికి సిఎం వచ్చి, పరామర్శించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం, మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబాలకు అందించడం, నష్టపరిహారం ప్రకటించడం ఉపశమనం కలిగించేవే! రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. పరిహారం ప్రకటించిన విజయ్ బాధిత కుటుంబాలను పరామర్శించ కుండా వెనుదిరగడమూ చర్చనీయా ంశమైంది. దీనిని మద్రాస్ హైకోర్టు కూడా తప్పు పట్టింది. ఇక వారే సిబిఐ విచారణ కోరడం మరీ దారుణం. ఆయన కానీ, వారి పార్టీ నాయకులు గానీ క్షతగాత్రులకు వైద్యమందించిన ఆసుపత్రులకైనా వెళ్లకపోవడం శోచనీయం. రాజకీయ సభలైనా, మతపరమైనవైనా, ఏ కార్యక్రమమైనా అక్కడికి వచ్చే ప్రజల ప్రాణాలను కాపాడి, క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత నిర్వాహకులదే. ఇరుకుగా ఉండే ప్రదేశాలను జనాకర్షణ కలిగిన నేతల భారీ సభల కోసం, రోడ్‌షోల కోసం వినియోగించకుండా, విశాల ప్రదేశాల్లోనే సభలు నిర్వహించేలా చూడటం అవసరం. పదుల సంఖ్యలో అమాయక ప్రజల మరణానికి కారణమైన ఇటువంటి తొక్కిసలాట ఘటనల సందర్భంగా జరిగిన నిర్వహణ వైఫల్యాలు, పాలనా యంత్రాంగం లోపాలు వంటివి సమీక్షించి, తగు చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. మద్రాస్ హైకోర్టు సూచనల మేరకు ఇలాంటి ర్యాలీలపై నిషేధం విధించాలి. అప్పుడే కొంతవరకైనా మేలు కలుగుతుంది.

---

# ట్రంప్ చర్యలతో అప్రమత్తంగా ఉండాల్సిందే

**• ప్రత్యమ్నాయ రంగాలపై దృష్టి సారించాలి • చైనాకు విమాన సర్వీసుల ప్రారంభం శుభసూచకం**



**న్యూఢిల్లీ,అక్టోబర్4:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుణ్యమా అని అనేక అనూహ్య ఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్ అనేక పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ట్రంప్ ఏ రోజు ఎలాంటి ఆంక్షలు తెస్తారో తెలియకుండా ఉంది. మేకిన్ ఇండియా అంటున్న భారత్ ప్రధాని అందుకు తగ్గట్లుగా కార్యాచరణకు దిగాలి. స్వయం సమృద్ధి సాధించేలా ప్రయత్నాలు ప్రారంభించాలి. ముఖ్యంగా యువత ఊనైపుణ్యాలకు పదను పెట్టాలి. ఇకపోతే దాదాపు ఐదేళ్ల తర్వాత అక్టోబర్ 26 నుండి భారత్– చైనాల మధ్య విమాన రాకపోకల పున:ప్రారంభానికి కేంద్రం గ్రీన్ సిగల్ ఇచ్చింది. ఈ విషయాన్ని తాజాగా ఓ సీనియర్ ప్రభుత్వాధికారి వెల్లడించారు. శీతాకాలం ప్రారంభమయ్యే కాలంలో భారత్– చైనాల మధ్య నేరుగా విమాన రాకపోకల్ని అక్టోబర్ 26 నుండి పున:ప్రారంభించడానికి అంగీకరించినట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. మరోవైపు అక్టోబర్ 26 నుండి కోల్‌కతా– గ్వాంగ్‌జౌ రోజువారీ సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో విమానయాన సంస్థ తెలిపింది. ఇరు దేశాల మధ్య నియంత్రణ ఆమోదాలు అమల్లోకి వచ్చిన తర్వాత న్యూఢిల్లీ నుండి చైనాకు రోజువారీ విమాన సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఇండిగో తెలిపింది. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, సిచువాన్ ఎయిర్‌లైన్స్‌లు కార్గో విమానాలకు అనుమతి కోరాయి. భారతీయ విమానయాన సంస్థలు ఇరు దేశాల మధ్య సేవల్ని కొనసాగించడానికి ఒప్పందానికి కట్టుబడి ఉన్నాయి. ప్రస్తుత ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం ఆరు గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలుకల్పిస్తుంది. అయితే వారంలో 42 విమానాల కంటే ఎక్కువ నడపకూడదని ఒప్పందంలో ఉంది. చైనా విమానాలు ప్రతివారం 42 విమానాలను నడుపుతున్నాయి. వాటిలో ఎయిర్ చైనా (బీజింగ్– ముంబై) వారానికి నాలుగుసార్లు, బీజింగ్ –ఢిల్లీకి ఐదుసార్లు సార్లు ప్రయాణీకుల రాకపోకల్ని కొనసాగిస్తున్నాయి. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్ ఢిల్లీ–గ్వాంగ్‌జౌకు రోజుకు రెండుసార్లు సర్వీసుల్ని కొనసాగిస్తుంది. చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ వారానికి ఎనిమిది, వాటిలో రోజువారీ ఢిల్లీ– షాంఘై విమానాలను నడుపుతుంది. షాన్డాంగ్ ఎయిర్‌లైన్స్ కున్మింగ్ నుండి ఢిల్లీకి వారానికి నాలుగుసార్లు విమానాలను నడుపుతుంది. రువాండాకు చెందిన రువాండ్ ఎయిర్‌లైన్స్ కూడా వారానికి మూడుసార్లు గ్వాంగ్జౌ– ముంబైల మధ్య విమాన సర్వీసుల్ని కొనసాగిస్తుంది. భారతీయ విమానయాన సంస్థల్లో ఒకటైన ఎయిర్ ఇండియా న్యూఢిల్లీ నుండి వారానికి ఐదుసార్లు షాంఘైకి విమానాలను నడుపుతుంది. ఇండిగో కూడా చెంగ్డు– ఢిల్లీ, గ్వాంగ్జౌ– కోల్‌కతాల మధ్య రోజువారీ విమానలను నడిపింది. ఈ నేపథ్యంలో ప్రయాణీకుల, కార్గో విమానాల కోసం ఐదు చైనా ఎయిర్‌లైన్స్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)ని సంప్రదించాయి. ఁూగా, విమానాల రాకపోకలు పున:ప్రారంభించడానికి ఇక ఆలస్యం చేయకూడదని భారత్– చైనా నేతలు కోరుకుంటున్నారని ప్రభుత్వాధికారి పేర్కొన్నారు. ఇక ఇరు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి, ప్రభుత్వ వ్యూహంలో భాగంగా ఈ సంవత్సరం ప్రారంభం నుండి రెండు దేశాలు సాంకేతికస్థాయి చర్చలు జరుపుతున్నాయని, ఇందులో విమాన సేవా ఒప్పందం కూడా ఉందని భారత విదేశాంగశాఖ గురువారం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఇండిగోతోపాటు, ఎయిర్ ఇండియా కూడా ఈ ఏడాది చివరి నుంచి షాంఘైకి విమాన సర్వీసులను ప్రారంభించాలని యోచిస్తోంది. ఇక ఆకాశ విమానయాన సంస్థ కూడా అదే ఆలోచనలో ఉంది. చైనా నుంచి భారత్‌కు చేరే ప్రయాణీకుల కోసం చైనా కూడా షాంఘై –ఢిల్లీ (వారానికి ఐదు విమానాలు) విమాన సర్వీసులను ప్రారంభించింది. వీటికి డిజిసిఎ అనుమతినిచ్చింది. ప్రయాణీకుల విభాగంలో ఎయిర్ చైనా, షాన్డాంగ్‌లు దరఖాస్తు చేసుకున్నాయి. వీటితోపాటు ఇతర విమానయాన సంస్థలు కూడా దరఖాస్తు చేసుకున్నాయి.

# జపాన్ తొలి మహిళా ప్రధానిగా తకైచి



**• ఆమె ఎన్నికల లాంఛనమే అంటున్న పరిశీలకులు**

**న్యూఢిల్లీ,అక్టోబర్4:** జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. తాజా రాజకీయ పరిస్తితుల్లో ఆమె ఎన్నిక లాంఛనమే కానుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఈక్రమంలో తదుపరి ప్రధానిగా తకైచి బాధ్యతలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. ఇక, దేశ తదుపరి ప్రధానిని ఎన్నుకునేందుకు జపాన్ పార్లమెంటు అక్టోబరు 15న ఓటింగ్ నిర్వహించనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ తెలిపింది. తాజాగా మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమిని ఆమో ఓడించారు. 64 ఏళ్ల తకైచి 1993లో పార్లమెంటుకు ఎన్నికయ్యారు.

# భాగ్‌సవారితో ముగిసిన బ్రహ్మోత్సవ వేడుక

**ఏటా మరుసటి రోజు నిర్వహించడం ఆనవాయితీ**

**తిరుమల,అక్టోబర్4:** శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తిరుమలలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా పూర్తయ్యాయి. ఈ క్రమంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన భాగ్ సవారి ఉత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు 'భాగ్‌సవారి' ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారువారు అశ్వత్త వృక్షానికి బంధిస్తాడు. అయితే స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రేవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీనుండి విముక్తురాలుని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరు నాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయం లోనికి ప్రవేశిస్తానని అభయ మిచ్చాడు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ 'భాగ్‌సవారి' ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామివారు సాయంత్రం 4 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయం లోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఇతర ఆలయ అధికారులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.



# దగ్గు సిరప్‌ల దారుణం

**• కేసన్స్ ఔషధాలపై నిషేధం**

**• దర్యాప్తునకు ఆదేశించిన రాజస్థాన్ ప్రభుత్వం**




**జైపూర్,అక్టోబర్4:** కలుషితమైన దగ్గు సిరప్‌ల వల్ల మధ్యప్రదేశ్‌లో 9 మంది, రాజస్థాన్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. దీంతో దేశవ్యాప్తంగా దగ్గుమందులపై ఆందోళన మొదలయ్యింది. అయితే తమ మందుల్లో విషకారకాలు లేవని సదరు ఫర్మా సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలు పాటించని మందుల కంపెనీపై చర్యలు తీసుకుంది. జైపూర్‌కి చెందిన కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసిన మందుల పంపిణీని ప్రభుత్వం నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ స్పందించారు. చిన్నారుల మృతుల ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని, తదనుగుణంగా వారిపై కఠినమైన చర్యల్ని తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు.

# కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ని కలిసిన మంభోజపల్లి బిఆర్ఎస్ నాయకులు.





**మెదక్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 04).:** హైదరాబాద్ లోని కంఠారెడ్డి క్యాంపు కార్యాలయం లో BRS మెదక్ నియోజకవర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన మెదక్ మండల మంభోజపల్లి బిఆర్ఎస్ నాయకులు.ద

## రాంరెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలో పాల్గొన్న

### మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్





**తుంగతుర్తి సూర్యాపేట జిల్లా సెప్టెంబర్ 4 :** నాలుగు దశాబ్దాల పాటు నల్లగొండ జిల్లా రాజకీయాల్లో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలు తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించి.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియలో పాల్గొన్నారు.

## దసరా శరన్నవరాత్రుల సందర్భంగా కనకదుర్గమ్మ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన అన్న సంతర్పణ,





**గురజాల :** గురజాల పట్టణంలోని రెడ్డి బండ సెంటర్లో దేవీ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన కనకదుర్గమ్మ తల్లి విగ్రహం వద్ద పూజా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చల్లగుండ శ్రీనివాసరావు శనివారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ఊరేగింపుతో పురవీధుల గుండా ఊరేగించి నిమజ్జనం చేశారు.

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆటో నడిపి అబ్బుర పరిచారు



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 4 :** తాడేపల్లిగూడెంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆటో నడిపి శనివారం అందర్నీ అబ్బుర పరిచారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించిన ఆయన కాకి చొక్కా ధరించి ఆటో సవారీ చేశారు. తాడేపల్లిగూడెం రవాణా శాఖ కార్యాలయం పరిధిలో 1265 మందికి రూ.1, 89, 75, 000లు చెక్కును ఆయన ఆవిష్కరించారు. రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మిక బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ, ఎంవీఐ సురేంద్ర సింగ్ నాయక్ పాల్గొన్నారు.

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు,



**గురజాల :** గురజాల పట్టణంలోని రెడ్డి బండ సెంటర్లో గత 11 రోజుల నుంచి దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శనివారం కనకదుర్గ అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పూజారులు ఎమ్మెల్యే గోత్రనామాలతో పూజలు చేసినారు. ఈ పూజా కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ, అడపా శ్రీనివాసరావు, శివనాగు, పాతూరి రామకృష్ణ, పోటు నాగేశ్వరరావు, డాక్టర్ ఉన్నం మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, జనసేన పార్టీ కటికం అంకారావు, తదితరులు పాల్గొన్నారు.

## పోటు వెంకటేశ్వర్లు శ్రీమతి నాగేంద్రం కుమారుడు రామచంద్రరావు వివాహానికి హాజరైన గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు





**గురజాల :** గురజాల పట్టణంలో ని చల్లగుండ్ల గార్డెన్స్ నందు జరగనున్న పోటు వెంకటేశ్వర్లు, శ్రీమతి నాగేంద్రం, కుమారుడు రామచంద్రరావు,( నేలవల్లి బొల్లయ్య) బావమరిది వివాహ సందర్భంగా గురజాల రెడ్డి బండ సెంటర్లోని వారి నివాసానికి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు రామచంద్రరావుని కలిసి ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నేలవల్లి బొల్లయ్య, కటికం అంకారావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దామన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు ముగిసిన దామన్న శకం

### ఘనంగా దామన్న పార్థివ దేహానికి మంత్రులు శ్రద్ధాంజలి.
### ప్రభుత్వ లాంఛనాలతో మంత్రులు, ఎమ్మెల్యేలు, అశేష ప్రజానిక మధ్య, అంత్యక్రియలు







**తుంగతుర్తి సూర్యాపేట జిల్లా అక్టోబర్ 4 :** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజా నాయకుని గా రాణించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి( మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి(73) నివాసములో ఆయన భౌతిక కాయాన్ని ఏర్పాటు చేయగా, కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి చూస్తూ ఏడుస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన భౌతికకాయంపై మంత్రులు ఎమ్మెల్యేలు, అధికారులు, అభిమానులు పెద్ద ఎత్తున శ్రద్ధాంజలి ఘటించారు.1952 సంవత్సరములలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మించి, విద్యాభ్యాసం నిర్వహించారు. 1969 సంవత్సరంలోనే రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఎదిగి, అంచలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో రాణించారు. 1986 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా తుంగతుర్తిలో కమ్యూనిస్టు పార్టీపై ఎమ్మెల్యేగా నిలిచి, కమ్యూనిస్టులతో పోరాడి గెలిచారు. మొత్తం 5 పర్యాయాలు, ఎమ్మెల్యేగా, 2 మార్లు క్యాబినెట్ మంత్రివర్గంలో స్థానం సంపాదించి, తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల్లో వేల కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేసిన ఘనత దామోదర్ రెడ్డికి దక్కింది. గడిచిన 40 సంవత్సరాలుగా ఎంతో మంది కార్యకర్తలు రాజకీయ నాయకులుగా తీర్చిన ఘనత ఆయనదే అని వారు కొనియాడారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక సీనియర్ నాయకుడిని కోల్పోవడం బాధాకర విషయం అని అన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉండి, అక్టోబర్ 1 హైదరాబాదులోని ఏఐజి హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో శక్తి వంచన లేకుండా కృషి చేసిన నాయకునిగా పేర్కొనవచ్చు అని పలువురు అభివర్ణించారు.తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గాల ప్రజల సందర్శన కోసం3 వ రోజు, సూర్యాపేటలో 4 న తుంగతుర్తిలో అశేష ప్రజానిక మధ్య, తన వ్యవసాయ క్షేత్రంలో, అధికార లాంచనాలతో అంత్యక్రియలు ఏర్పాటు చేశారు. దీనితో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు దామన్న అమరహై.. జై కాంగ్రెస్, టైగర్ దామన్న నినాదాలతో మారుమోగింది. దామన్న శకం ముగిసిందని నియోజకవర్గ కార్యకర్తలు ఆవేదనకు గురయ్యారు.సూర్యాపేట ఎస్పీ నరసింహ,పర్యవేక్షణలో,డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో తుంగతుర్తిలో భారీ బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతరావు, ఎమ్మెల్యేలు మందుల సామేలు, వేముల వీరేశం, యశస్విని రెడ్డి, రవీందర్ నాయక్, రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ సత్యం, కోటిరెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టి పి సి సి ఉపాధ్యక్షులు బోయినపల్లి రేఖ, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, టీ పీసీసీ నాయకులు గుడిపాటి నరసయ్య, అనపర్తి జ్ఞాన సుందర్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, ప్రముఖ పారిశ్రామికవేత్త సంకినేని కృష్ణారావు, నియోజకవర్గ నాయకులు ,మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డ్రైవర్ల సేవ లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





**జగ్గయ్యపేట అక్టోబర్ 04.** పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ నందు ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య విశిష్ట అతిధి గా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికై కట్టుబడి ఉందని దానికి నిదర్శనమే ఈ ఆటో డ్రైవర్ల సేవ లాంటి పథకమని ఆటో డ్రైవర్లు ఎండ వాన లెక్కచేయకుండా తిరుగుతూ వారి జీవితాలను ఎంతోకొంత నిలబెట్టాలని ప్రయత్నం చేస్తూ చాలామంది డ్రైవర్లు గానే స్థిరపడిపోయారని వారికి అండగా ఉండాలని సదుద్దేశంతో ఆటో డ్రైవర్లకు సేవతో అనే కార్యక్రమం చేపట్టి ఈరోజు సుమారు 436 కోట్లు డ్రైవర్ మిత్రులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈరోజు చెల్లించిందని జగ్గయ్యపేట నియోజకవర్గం లో 2002 మందికి గాను 3 కోట్ల 30 వేల రూపాయలు ఈరోజు లబ్ధి చేకూరిందని చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.అలాగే సూపర్ సిక్స్ పథకాలలో అన్ని పథకాలు ప్రజలకు చేరువయ్యాయని ముందు ముందు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు సంక్షేమంతో పాటుగా అమరావతిని అన్ని విధాల అభివృద్ధి మార్గంలో నడిపించడానికి టెండర్లు పిలిచి పనులు వేగవంతంగా చేస్తున్నారని మన రాజధాని అమరావతి కూడా త్వరలోనే పూర్తికాబోతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు వేరే రాష్ట్రానికి తరలి వెళ్లకుండా అమరావతిలోనే ఉద్యోగ కల్పన చేయడానికి ముఖ్యమంత్రి వర్యులు కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మరియు కూటమి నాయకులు, మండల నాయకులు జగ్గయ్యపేట మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ సేవలో పథకం ప్రారంభం



**గురజాల :** ఆటో డ్రైవర్ సేవలో పథకం ప్రారంబించారని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఆటో డ్రైవర్ సేవలో పథకం ద్వారా అర్హులైన ప్రతి డ్రైవర్ కు ఏడాదికి 15000/వేల రూపాయలు చొప్పున నేరుగా వారి ఖాతాలో జమ చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆటో డ్రైవర్లకు మాట ప్రకారం కూటమి ప్రభుత్వం నిలబెట్టుకున్నారు.

## దుర్గ మాత తీర్థ ప్రసాదాలు పంపిణీ



**మంథని రూరల్ :** విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ గాంధీ చౌక్ దుర్గామాత ఉద్వాసన కార్యక్రమం శనివారంరోజు జరిగింది. తదనంతరం తీర్థ ప్రసాదాలు కూడా అందరు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా గారు, జిల్లా ధర్మజాగరణ ప్రముఖ కనుకుంట్ల స్వామి గారు, బజరంగ్దళ్ ప్రముఖ నరెడ్ల రాజేష్, గారు విశ్వహిందూ పరిషత్ ప్రకండు బాధ్యులు ఉపాధ్యక్షులు రావుల సతీష్ గారు, బోట్ల ఆంజనేయులు గారు, ప్రఖండ్ కార్యదర్శి బత్తుల సత్యనారాయణ గారు, సహ కార్యదర్శులు నామనీ నాగేష్ గారు, గుండా శ్రీనివాస్, సత్సంగ్ ప్రముఖ మేడవుని రాజమౌళి గౌడ్ గారు, సామాజిక సమరసత ఎరుకల పోషంగారు, గోరక్ష ప్రముఖ నూక శ్రీనివాస్ గారు, మందిర్ మట్టి ప్రముఖ కొమరవెల్లి హరీష్ గారు, ప్రచార ప్రముఖ తూర్పాటి రాము గారు హిందూ బంధువులు కుటుంబ సభ్యులతో సహా పాల్గొన్నారు. బత్తుల సత్యనారాయణ ప్రఖండ కార్యదర్శి మంథని

## నిరుపేదలకు వరం ఉచిత వైద్య శిబిరం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...



**కుత్బుల్లాపూర్ :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నందు “ఇస్మాయిలీ సివిక్” ఆధ్వర్యంలో ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు వరం ఉచిత వైద్య శిబిరం అని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఇస్మాయిల్ సివిక్ సంస్థకు నా ప్రత్యేక అభినందనలు. రానున్న రోజుల్లో కూడా నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు మరిన్ని శిబిరాలను “ఇస్మాయిలీ సివిక్” ఏర్పాటు చేయాలని, వారికి మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు పదికి పైగా ఆస్పత్రులు పాల్గొని దాదాపు 400 మంది నిరుపేదలకు తమ వైద్య సేవలను అందించారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితాశ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సి పాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు జంధా కుమార్, సంగీతా రెడ్డి, వేణు యాదవ్, ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ అధ్యక్షులు ఇక్బాల్ మందని తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైలు తనిఖీ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**జగ్గయ్యపేట అక్టోబర్ 04.** సాధారణ తనిఖీలలో భాగంగా శనివారం జగ్గయ్యపేటకు విచ్చేసిన కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తల గోపి స్థానిక సబ్ జైలును తనిఖీ చేశారు.సంబంధిత సిబ్బంది నుండి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు మంజూరు దశలో వున్న జగ్గయ్యపేట సబ్ కోర్ట్ దస్త్రంపై హైకోర్టు వారు త్వరితగతిన ఉత్తర్వులు వెలువరించుటకు తగిన చర్యలు తీసుకోనవలసినదిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రామకృష్ణయ్య, జగ్గయ్యపేట న్యాయమూర్తి హిమబిందు, కోర్ట్ సిబ్బందిన్యాయవాదులు దాసరి నాగేశ్వరావు,వీరాంజనేయులు, శోభా తొరనే, ప్రతాప్ రెడ్డి, మన్నెం మురళి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా వరదలో కొట్టుకుపోయిన ఇద్దరు యువకులు



**మెదక్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 04).** మెదక్ జిల్లా ఏడుపాయలలో దుర్గాదేవి నిమజ్జనం చేస్తుండగా, మంజీరా వరదలో కొట్టుకుపోయిన కూకట్పల్లికి చెందిన వినయ్, సాయి అనే ఇద్దరు యువకులను పాపన్నపేట పోలీసులు చాకచక్యంగా కాపాడారు. హైదరాబాద్ నుంచి నిమజ్జనం కోసం వచ్చిన 30 మంది భక్తులలో ఈ ఘటన చోటుచేసుకుంది. మొదట వినయ్ వరదలో కొట్టుకుపోతుండగా, అతన్ని కాపాడేందుకు దిగిన సాయి కూడా ప్రమాదంలో పడ్డాడు. పోలీసులు వెంటనే స్పందించి వారిద్దరినీ సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ





**మంథని రూరల్ :** శనివారం రోజు ఎక్లాస్ పుర్ మరియు ఏ క్లాస్ పుర్ శ్రీపాద కాలనీ లో ఇందిరమ్మ ఇండ్లు ల బ్ధిదారులు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి పెరవేనా లింగయ్య యాదవ్ ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం మాజీ ఎంపీటీసీ పెండ్లి చైతన్య ప్రభాకర్ రెడ్డి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అర్థం సదానందం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాధారపు నితీష్ యూత్ కాంగ్రెస్ నాయకులు బూడిద రంజిత్ మంథని కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు .

# సోమవారం ప్రజావాణి రద్దు



**నారాయణపేట జిల్లా /** జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయ డం జరుగుతుందని, జెడ్పిటిసి ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# జంపన్న గద్దే ఎక్కడా?

**కన్నెపల్లి గ్రామస్తులు అడుగుతున్నారు**

**ప్రభుత్వాని అధికారులను మేడారం మాస్టర్ ప్లాన్ లో కానరాని జంపన్న గద్దే ఏది**



**ములుగు జిల్లా :** నాకొడకా జంపన్నో యబ్బిహోహెూ నీ గద్దే ఎక్కడరో యబ్బిహో హెూ అని ఇప్పటికే శివసత్తులు దేవుని బాలలు మణి పలుకుతు న్నారు.ఇది మారుమోగక ముందేప్లాన్ లోకొద్ది పాటి మార్పులతో మాస్టర్ ప్లాన్ లో జంపన్న గద్దెకు విశిష్ట స్థానం కల్పించాలి లేదంటే జంపన్నకు వారం జలగంగై ఉప్పొంగి మేడారాన్ని నిత్యం ముంచు తూనే ఉంటుంది జంపన్నకు గద్దే లేనందుననే జల ప్రళయాలు సంబవిస్తున్నాయానే జనవాక్కు నిజమవుతుందిఇప్పటికే జంపన్న వాగులో భక్తుల మరణాలు పెరుగుతున్నాయి మేడారం పూజారులు ప్రజలు గమనించండి అమ్మవార్ల గద్దెలకు నిత్యం కాపలాగా ఉండే వనం పోతురాజు ఎక్కడా?మాస్టర్ ప్లాన్ లో నాగులమ్మకు కూడా స్థానం కనపడలేదు జాతర మొదల వ్వ గానే అమ్మవార్లు గద్దెలమీదకు వచ్చి తిరిగివన ప్రవేశం చేసే వరకు భక్తులకు దీవెనలు అందిస్తూ ఏ ఆపద రాకుండా కాచి కాపాడే జంపన్న వనం పోతురాజునాగులమ్మ లనుమాస్టర్ ప్లాన్ లో విస్మరించారుఇది జాతర విశిష్టతను దెబ్బతీస్తుంది అమ్మవార్లు వనప్రవేశం చేశాక గద్దెలపైకొలువై ఉండేది మేడారాన్ని కాపాడేది జంపన్న వనం పోతురాజు నాగులమ్మ లే ఇది మేడారం పూజారులకు తెలుసుకోయ తలపతులకు తెలుసుకానీ అందరూ మౌనంగా ఉన్నారు మార్పు మంచిదే కానీ చిన్న పొరపాటు కూడా జరుగకూడదని ఇది భక్తుల మనోభావాలకు ఇబ్బందిగా ఉన్నదని ఆశాస్త్రీయంగా ఉన్నదని అశేష కోయ భక్తులు కోరుతున్నారు

# చిన్నారులను ఆశీర్వదించిన మహబూబాద్ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్



**మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, ఆనేపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గంధసిరి కృష్ణ కూతుర్ల నూతన వస్త్రలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను.ఆశీర్వదించిన.మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడపూడి నవీన్ రావు వారి వెంట మరిపెడ మున్సిపల్ మాజీ చైర్మన్ సిందూర రవి నాయక్ ,రాంపల్లి రవి గౌడ్ ,దుస్స నర్సయ్య ,హరి నాయక్ ,అజ్మీర రెడ్డి , హుస్సేన్ ,గుండగాని సుందర్ ,గుండె రాములు,బొడ్డు సంపత్ ,మునేష్ సోషల్ మీడియా పట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



**కురవి :**మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పక్కన పిల్లలు బాంబులు కాలుస్తుండగా ఒక్కసారిగా ఆమెడ సత్తయ్య గడ్డివాము అంటుకున్నది. గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న ఎస్ఎఫ్ఐ నాయకులు గంధసిరి జ్యోతిబసు, కొలిపాక వీరేందర్ గడ్డివాము దగ్గర చేరుకొని మంటను అదుపు చేసే ప్రయత్నం చేశారు. ఎంత యత్నించినా మంటలు అదుపు రాకపోవడంతో వెంబటే ఫైర్ ఇంజన్ డిపార్ట్మెంట్ కి ఫోన్ చేశారు. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ అగ్నిమాపక అధికారులు ఎస్ ఎఫ్ ఓ జి. మోహన్ రావు, లీఫ్ రవీందర్, డ్రైవర్ షఫీ 14 నిమిషాలలో సంఘటన స్థలాలను చేరుకొని మంటలను అదుపు చేశారు. ఒక్క ఫోన్ చేయగానే అగ్నిమాపక అధికారులు స్పందించి గడ్డివాము మంటను అదుపు చేసి చుట్టుపక్కన ఇండ్లకు ఎటువంటి నష్టం కలగకుండా చేసిన అగ్నిమాపక సిబ్బందికి ఎస్ఎఫ్ఐ నాయకులు అభివందనాలు తెలిపారు.. దగ్గర్లో ఉన్న యువకులు మోసం రంజిత్, సాయి, వీరేందర్,కుమ్మరి వీరన్న,బత్తిని వీరన్న, చెల్ల కిరణ్,ఆమెడ వర్షిని సహకరించారు.

# నూతన వస్త్రలంకరణ వేడుకకు హాజరైన

**డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే.డిఎస్ రెడ్యా నాయక్**



**మరిపెడ:**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఆనేపురం గ్రామానికి చెందిన గంధసిరి కృష్ణ కూతుర్ల నూతన వస్త్రలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన.డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే.డిఎస్ రెడ్యా నాయక్.మాజీ జెడ్పిటిసి మాణిక్యం.తేజావత్ రవీందర్.మరిపెడ మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్.సిందూర రవికుమార్.ప్రవీణ్ రెడ్డి.దిగజార్ల ముఖేష్.రాంపల్లి అశ్వినిరవి అజ్మీర రెడ్డి.గూగులోత్ లాల్ సింగ్.దుస్స నరసయ్య.గంట్ల మహిపాల్ రెడ్డి.దిగజర్ల ముఖేష్.బోడ భాస్కర్.సోషల్ మీడియా పట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.ద

# ఘనంగా రావణాసుర వధ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిలువేరు సమ్మి గౌడ్



**-కేసముద్రం:**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో యువత యూత్ క్లబ్ అనుబంధంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలలో భాగంగా రావణాసుర వధ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా యువత గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేసముద్రం మున్సిపాలిటీలోని సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై ఈ ఉత్సవాలలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ.చెడు సంహారం పై మంచి సాధించి రాక్షస సంహారాన్ని చేదించి నరకాసురుణ్ణి వదించినటువంటి ఈ దసరా ఉత్సవాలకు ఉప్పరపల్లి యూత్ సభ్యులు,గ్రామ పెద్దలు నన్ను ఆహ్వానించి మీ కుటుంబ సభ్యునిగా భావించి మీతోపాటు భాగస్వామిని చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచి వారికి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ.కార్యక్రమంలో.గ్రామ పెద్దలు బండారు దయాకర్,తండ వెంకన్న, పలుస వెంకన్న,పోలేపాక ఉప్పలయ్య,చింత నాగేశ్వర్ రావు,రమేష్,యువత యూత్ క్లబ్ అధ్యక్షులు తండా సంపత్, ఉపాధ్యక్షులు పలస రాకేష్,రావణాసుర ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎటురోజు పరిపూర్ణ చారి, ఉపాధ్యక్షులు తండా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కోమాకుల రమేష్, పబ్బతి సారంగం, శాగంటి రాములు, ముదురుకోళ్ల రమేష్, అడప రమేష్, ఎండి షబ్బీర్, ప్రవీణ్, శ్రీకాంత్, గంట రవి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన: జిల్లా ఎస్పీ





**నారాయణపేట జిల్లా /:**శనివారం రోజు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఎస్పీ కార్యాలయం (డీపీఓ ) లోని వివిధ విభాగా లను ఎస్బి, డిసిఆర్బి, ఐటీ కోర్, ఎమ్ టి,ఆర్ ఐ స్టోర్ తదితర ఆఫీస్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి విభాగంలో జరుగుతున్న పనితీరును వివరంగా పరిశీలించి, సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ విధి విధానాలను పరిశీలించి ప్రతి ఆఫీసులో (5%o%) రికార్డుల క్రమ పద్ధతి నీ ఇంప్లిమెంటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. పోలీసు హెడ్ క్వాటర్స్, కమాండ్ కంట్రోల్ రూమ్ లోని సీసీ కెమెరాలను పరిశీలించి, సిసి కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా మానిటర్ చేయాలని మరియు జిల్లాలోని అన్ని సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్లో వీక్షించే విధంగా చూడాలని అధికారులకు తెలిపారు.ఎస్పీ సిబ్బందితో మాట్లాడి.ప్రజాసేవలో క్రమశిక్షణ, పారదర్శకత మరియు సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలన్నారు.అలాగే జిల్లా స్థాయిలో నేరాల నియంత్రణ ప్రజాభద్రత సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్తులో జిల్లా పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు అదనపు ఎస్పి యం.డి. రియాజ్ హూల్ హాక్,ఆర్ ఐ నరసింహ,ఎస్ ఐ లు నరేష్, సునీత, పురుషోత్తం, సురేష్ తది తరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి గా గుజ్జల మహేష్ ను నిలబెట్టాలని కోరుతున్న అభిమానులు

**గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రతి పక్షం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ లో చేరి పార్టీ బలోపేతానికి కృషి చేసిన గుజ్జల మహేష్.**

**గ్రామాలలో నీరసించి పోయిన కార్యకర్తలకు బూస్ట్ లా పనిచేసిన గుజ్జల మహేష్ చేరిక**

**ప్రతిపక్షంలో ఉన్న అధికార పక్షం లో ఉన్న నిత్యం ప్రజల తో మమేకమై ఉన్న గుజ్జల మహేష్.**



**తలకొండ పల్లి :**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం తలకొండపల్లి జడ్పిటిసి అభ్యర్థిగా గుజ్జల మహేష్ కు టికెట్ కేటాయించాలని ఆయన అభిమానులు కోరారు గుజ్జల మహేష్ కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీలో చేరి చురుకైన పాత్ర పోషించి మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఊపు తీసుకొచ్చారు.గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నీరసించి పోయిన సమయంలో. కాంగ్రెస్ పార్టీలో చేరి కార్యకర్తలకు బూస్ట్ అందించిన గుజ్జల మహేష్. అందరూ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి వారికి సంబంధించిన వ్యాపారాలు రాజకీయ భవిష్యత్తు సరి చేసుకుంటారు. కానీ దానికి భిన్నంగా అప్పటి ప్రతిపక్ష పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీలో చేరి తన నైపుణ్యంతో చురుకైన పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ జెండా మోయలేని పరిస్థితిలో కార్యకర్తలు ఉంటే వారికి దిశ నిర్దేశం చేసి నేనున్నాను అంటూ. పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచి గ్రామ గ్రామాన మళ్లీ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చి తన కృషి పట్టుదలతో ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి గ్రామ గ్రామాన కమిటీలు ఏర్పాటు చేసి పెద్ద సంఖ్యలో యువతని ఆకర్షించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేసిన గుజ్జల మహేష్. అంత చురుకైన పాత్ర పోషించినందుకు కష్టకాలంలో పార్టీలో చేరి తన నిబంధన చాటుకున్నందుకు చల్లా వంశం వంశీచంద్ రెడ్డి సహకారంతో బలంగా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసి కార్యాలయం పై జెండా ఎగురవేసిన ఘనత గుజ్జల మహేష్ అని అంటున్నారు. పార్టీ కార్యక్రమాలకు తన కష్టా జీతంతో సంపాదించిన డబ్బును సైతం పార్టీ బలోపేతానికి ఖర్చు చేసి ఆర్థికంగా బలంగా నిలబడ్డ వ్యక్తి గుజ్జల మహేష్ అని పార్టీ వర్గాలు అనుకుంటున్నాయి. కష్టకాలంలో పార్టీకి నిలబడ్డ వ్యక్తికి జెడ్పిటిసి స్థానానికి కేటాయించి పార్టీ తన నిబద్ధతను చాటుకుంటుందో లేఖ బీసీలలో ఉన్న కొన్ని వర్గాలకు మాత్రమే సీటు కేటాయించి. మరో మారు పార్టీకి కష్టపడ్డ వ్యక్తులకు అండగా ఉంటుందో అసహనం వ్యక్తం చేస్తుందో ఎదురు చూడాలని మేధావులు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సైతం గుజ్జల మహేష్ కు అండ దండలు ఉన్నాయి అంటే ఆయన పార్టీకి చేసిన గొప్ప కార్యక్రమాలు నిదర్శనం అని ఆయన అభిమానులు అంటున్నారు. అందులో భాగంగా తలకొండపల్లి జడ్పిటిసి స్థానాన్ని బీసీ జనరల్ కేటాయించిన సందర్భంగా బీసీలలో అత్యధికంగా వెనకబడిన వర్గంలో గుజ్జల మహేష్ ఉన్నారు కాబట్టి బీసీ లకు కేటాయించిన తలకొండపల్లి జెడ్పిటిసి స్థానాన్ని గుజ్జల మహేష్ కు కేటాయించి బీసీలపై ఉన్న నిబద్ధతను కాంగ్రెస్ పార్టీ మరోసారి రుజువు చేసుకుంటుందని బీసీ సంఘాలు సైతం ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. బీసీలకు కేటాయించిన సీట్లలో బీసీలలో కొన్ని వర్గాలు మాత్రమే బీసీ ఫలాలను అందిపుచ్చుకొని అభివృద్ధి చెందుతున్నాయి .బీసీలలో ఉన్నటువంటి వెనుకబాటు లో ఉన్న కులాలను కూడా గుర్తించి కాంగ్రెస్ పార్టీ బీసీలలో ఉన్న చిన్న కులాలకు ఇలాంటి సీట్లు కేటాయించినట్లయితే మరో మారు బీసీలపై ఎంత గొప్ప ప్రేమ ఉందో ప్రజలు కూడా గుర్తిస్తారని బీసీ సంఘాలు గుజ్జల మహేష్ అభిమానులు కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తల సైతం అనుకుంటున్నారు.కల్మషం లేని వ్యక్తి గా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ. తన వంతు సహాయ సహకారాలు అందజేస్తు ప్రజా సేవలో దూసుకుపోతున్న గుజ్జులా మహేష్

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా చిలువేరు సమ్మయ్య గౌడ్



**-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామం లో యంగ్ స్టార్ యూత్ కమిటీ ఆహ్వానం మేరకు కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు,సోదరీమణులు, కమిటీ సభ్యుల తో కలిసి జై భవాని మాత ప్రత్యేక పూజల్లో భాగంగా పూజారి రాగి నితిన్ ఆధ్వర్యం లో నిర్వహించిన దీపోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్.అదేవిధంగా విగ్రహ దాతగా ముందుండి అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు .ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ. ఆ జగన్మాత ప్రత్యేక పూజలలో పాల్గొనే చక్కటి అవకాశం నాకు కల్పించి నందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి తాళ్లపూస పల్లి గ్రామ ప్రజలను,యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి పంటలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు..అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.మా ఆహ్వానం మేరకు పిలిచిన వెంటనే మా పై ప్రేమతో మా గ్రామం పై ఉన్న మక్కువతో మా యంగ్ స్టార్ యూత్ తో పాటు మా గ్రామం లో యువత కు అండగా ఉంటూ మాతో పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా చూడాలని ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు..ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సురేందర్,వల్లాల రాజేందర్, క్రాంతి,వంశీ,సతీష్,వేణు, మునేష్,శ్రవణ్,సుభాష్, మనోజ్,రాహుల్, ఉదయ్,భరత్,సాయి, సందీప్,యశ్వంత్, విశాల్,రాజు యశోద సునీత,అరుణ,గౌతమి, యమున,రమా, నాగమణి,భారతమ్మ, స్వప్న,ఉపేంద్ర,విజయ, శ్రీజ,రవళి,మీనాక్షి వరుణ్,గౌరమ్మ, అంజమ్మ,స్వరూప, పద్మ,నిహారిక,వర్షిని, మనస్విని,సౌజన్య సురాంబ,పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కల్వల గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల్లో పాల్గొని 55 మంది గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు టీషర్ట్స్ అందజేసిన సమ్మి గౌడ్



**కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల గ్రామం లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాల నుండి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న అమ్మవారి ఉత్సవాల కమిటీ ఆహ్వానం మేరకు కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు,సోదరీమణులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు జిన్నా కిరణ్, ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్, కోశాధికారి మేకపోతుల మనీష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గండి బబ్బి,కమిటీ సభ్యుల తో కలిసి జై భవాని మాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం కమిటీ సభ్యుల కోరిక మేరకు 55 టీ షర్టులను బహుగకరించి వచ్చే ఏడాది భవాని మాత ప్రతిమను ఇప్పిస్తానని వారికి మాటిచ్చారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.ఆ జగన్మాత మాత ప్రత్యేక పూజలలో పాల్గొనే చక్కటి అవకాశం నాకు కల్పించి నందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి కల్వల గ్రామ ప్రజలను,యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మా ఆహ్వానం మేరకు పిలిచిన వెంటనే మా పై ప్రేమతో మా గ్రామం పై ఉన్న మక్కువతో పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా చూడాలని ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు సామల రాజు,అడ్డూరి శ్రీకాంత్,అడ్డూరి నవీన్, కూన పవన్,దిలీప్ చారి, విక్రమ్,మురళి, అరవింద్, గణేష్,రాజశేఖర్, శ్రీకాంత్,శ్రీను,వేణు, శ్రీపాల్,నరేష్,అజయ్, సాత్విక్,వినయ్,ప్రవీణ్, మనోజ్,గగన్,మహేష్, మనీష్, సాయి, వినయ్, కౌశిక్,గణేష్,కార్తీక్, వెంకటరెడ్డి,వెంకటేష్, అఖిల్, శ్రీకాంత్,సందీప్, శ్రీధర్,రాజు,నరేష్,వర్షిత్,వెంకటేష్,ప్రణయ్, కోటిరెడ్డి,రాజేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మిడ్జిల్ తహసిల్దార్ కార్యాలయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అవగాహన సదస్సు

**తహసిల్దార్ పులి రాజు**



**అక్టోబర్ 4 2025, మిడ్జిల్** :మిడ్జిల్ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రవర్తన నియమావళి అమలులో భాగముగా వివిధ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించబడును. కావున ప్రతి ఒక్కరూ సదరు సమావేశానికి తేదీ 6.10.2025 సోమవారం ఉదయం 11.00 గంటలకు మిడ్జిల్ తాసిల్దార్ కార్యాలయం నందు నిర్వహించబడును సదరు అవగాహన సదస్సుకు హాజరై మీ సందేహాలను నివృత్తి చేసుకొని అవగాహన పెంచుకుని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛగాను, ప్రశాంతంగానూ, నిజాయితీగాను, పారదర్శ కం గాను, నిర్వహించుటకు సహకరించవలసిందిగా మండల తహసిల్దార్ పులి రాజు శనివారం పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు.
.

## అచ్చం భాషా సినిమాలో రజనీకాంత్ లాగా తనదైన స్టైల్ లో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి




**అనంతపురం ప్రతినిధి 04:**తాడిపత్రి పట్టణంలో ఆటో డ్రైవర్ అవతారమెత్తిన జేసీ ప్రభాకర్ రెడ్డి.అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఆటో డ్రైవర్ అవతారం ఎత్తారు. కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 15000 రూపాయలు విడుదల చేయడంతో అచ్చం భాషా సినిమాలో రజినీకాంత్ లాగా, నేను ఆటో వాడిని ఆటో వాడిని అంటూ, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఆటో డ్రైవర్ అవతారంలో ఆటోను డ్రైవింగ్ చేస్తూ ఆటో డ్రైవర్లు నిర్వహించిన ర్యాలీలో ముఖ్యఅతిథిగా జేసీ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఏది చేసిన అది సంచలనమే అవుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు

## అట్టహాసంగా ఆటో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని

### ఆటో స్వయంగా నడిపి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే




**కళ్యాణదుర్గం అక్టోబర్ 4 :**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తోంది అందులో భాగంగానే శనివారం రోజున ఆటో డ్రైవర్లకు ఏటా 15 వేల రూపాయలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కళ్యాణదుర్గం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుంచి ఎమ్మెల్యే అమిలినేని స్వయంగా ఆటో నడుపుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గత ప్రభుత్వం హయాంలో ఆటో డ్రైవర్లకు ఆర్థికంగా ఆదుకోకుండా గుంతల రహదారులను కూడా పూడ్చకుండా ఆటో వాహన దారులకు ఇబ్బందులకు గురిచేశారని నేడు అలాంటి పరిస్థితి లేకుండా వారిని ఆదుకోవడం కోసం అక్టోబర్ నెల ప్రతి ఏడాది 15 వేల రూపాయలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆటో డ్రైవర్లు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## టీడిపి కార్యకర్త నాగరాజు మృతి నివాళులర్పించి 10000 ఆర్థిక సహాయం చేసిన టిడిపి నాయకులు కాట్టప్ప గారి రామలింగారెడ్డి




**అనంతపురం ప్రతినిధి 04:**అనారోగ్యంతో మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి పెద్దదిక్కుగా నిలిచి దహణసంస్కరణల ఖర్చుల కు మానవతాదుకృథం తో 10000 రూపాయలు ఆర్థికసాయం చేసినా టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగా రెడ్డి శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం మండలం సిద్ధారంపురం గ్రామ పంచాయతీ కొండాపురం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన టీడీపీ కార్యకర్త సకల నాగరాజు పార్థివదేహంకు పూలమాల వేసి నివాళ్ళు అర్పించి మానవతాదుకృథంతో కుటుంబపెద్దగా దహణసంస్కరణల ఖర్చులకు 10000 రూపాయలు ఆర్థిక సాయం చేసినా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి.భవిష్యత్తు లో వారి కుటుంబ సభ్యులకు నా తరుపున టీడీపీ పార్టి తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటాము అని తెలియజేసిన టీడీపీరాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి దేవాలయం బోర్డు కమిటీ డైరెక్టర్గా కొప్పెర్ల నాగరాజు



**ఏలూరు ప్రతినిధి4:** కూటమి ప్రభుత్వం శ్రీ కాళ్ళ హస్తిదేవాలయం బోర్డ్ కమిటీ డైరక్టర్ గా నన్ను ఏకగ్రీవంగా ఎంపిక చేసి నాపై ఇంత విశ్వాసం ఉంచి ఇంత గొప్ప అవకాశం కల్పించి న మన కూటమి నాయకులు పెద్దలు పూజ్యులు మన రాష్ట్ర ముక్యమంత్రివర్యులు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ మంత్రివర్యులు. గౌరవ నీయులు శ్రీ పవన్ కళ్యాణ్ కి. మన రాష్ట్ర డైనమిక్ లీడర్ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు . మా కులదైవం మా నాయి బ్రాహ్మణు ల ముద్దు బిడ్డ. తిరుమల తిరుపతి దేవాలయం బోర్డ్ మెంబర్ . వైద్యా శాంతారామ్ . అలాగే గౌరవ నీయులు మా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గార్కి. మా చింతలపూడి నియోజకవర్గం శాసనసభ్యులు సొంగా. రోషన్ కుమార్ మరియు జిల్లా లో ఉన్న మన నాయి బ్రాహ్మణ సోదరులకు. అలాగే కూటమి పార్టీ నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు అందరికీ కూడా పేరు పేరునా నా సిరసు వంచి పాదాభివందనం చేస్తూ. ప్రత్యేక ధన్యవాదములు.తెలియ జేస్తూ,మీ. విధేయుడు. కోప్పెర్ల నాగరాజు

## చింతలపూడి ఎమ్మెల్యే రోషనల్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీకాళహస్తి దేవాలయంబోర్డ్ డైరెక్టర్ గా కొప్పెర్ల నాగరాజు



**ఏలూరు జిల్లా ప్రతినిధి 4:** శ్రీకాళహస్తి ఆలయ బోర్డు డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీ లొ టీడీపీ సీనియర్ కార్యకర్త కొప్పెర్ల నాగరాజు, శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు, నేను చేసిన సేవలను గుర్తించి నాకు ఇంత మంచి పదవి ఇచ్చినందుకు ఎంపీ శ్రీ పుట్ట మహేష్ కుమార్ కి, మన ప్రియతమ శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ కి, కూటమి ప్రభుత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అలాగే నాపై ఉన్న బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేశారు, ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు శాలువా కప్పి నాగరాజు కు శుభాకాంక్షలు తెలియజేసారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిందే చేస్తారు చేసేదే చెబుతారు ఎమ్మెల్యే దగ్గుపాటి




**అనంతపురం 04:**దసరా కానుకతో ఆటో డ్రైవర్ల కళ్లలో ఆనందం కనిపిస్తోందని ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్అర్బన్ టీడీపీ కార్యాలయం నుంచి భారీ ఆటో ప్రదర్శన చెసారు సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఖాకీ దుస్తులు వేసుకుని ఆటో నడిపారు ఆటో డ్రైవర్లతో కలిసి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శనభారీగా పాల్గొన్న ఆటో డ్రైవర్లు, టీడీపీ నాయకులు అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటితో తమ ఆనందాన్ని పంచుకున్నారు ఆటో డ్రైవర్లుమున్సిపల్ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లతో కలిసి పథకం ప్రారంబించిన కార్యక్రమంలో పాల్గొన్న రవాణా శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఆటో డ్రైవర్ల కుటుంబాలు, నాయకులు, కార్యకర్తలుఅనంతపురం జిల్లాకు చెందిన మెగా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఇవాళ ఒ?క్కో ఆటో డ్రైవర్ కు 15వేలు ఆర్థిక సాయం అందుతోందని ఎమ్మెల్యే దగ్గుబాటి ఆనందమయం చేశారు రాష్ట్రంలో మొత్తం 2.90లక్షల మందికి 436కోట్లు అందజేస్తున్నారని జిల్లాలో 9500మంది అర్బన్ లో 1500మందికి లబ్ధి చేకూరుతోందని గత వైసీపీ ప్రభుత్వంలో 11లక్షల కోట్లు అప్పులు పెట్టిపోయారు కానీ సీఎం చంద్రబాబు 15నెలల్లోనే ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నారుగత ప్రభుత్వం కేవలం కొంత మంది ఆటో డ్రైవర్లకు 10వేలు ఇచ్చిందని ఈ ప్రభుత్వంలో 15వేలు ప్రతి ఏటా అందజేస్తుందని రవాణా రంగం వృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం ఇదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలియజేశారు

## ప్రయాణికుల ప్రాణాలను దృష్టిలో పెట్టుకుని ఆటో నడపండి ఎమ్మెల్యే పరిటాల సునీత





**అనంతపురం 04:**ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత సూచనలిస్తూ రాప్తాడు నియోజకవర్గంలో పథకాన్ని ప్రారంభించారు 3కిలోమీటర్ల మేర వందలాది ఆటలతో భారీ ప్రదర్శనస్వయంగా ఆటో ఎక్కిన ఎమ్మెల్యే పరిటాల సునీత తప్పుడు మాటలు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రకాష్ రెడ్డికి హెచ్చరించారు ఆటో డ్రైవర్లు ఆర్థికంగా నష్టపోకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఒక సంవత్సరానికి 15వేల ఆర్థిక సాయం అందిస్తోందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఆమె ప్రారంభించారు. ముందుగా కళ్యాణదుర్గం రోడ్డులోని జొన్నా ఐరన్ మార్ట్ వద్ద నుంచి భారీ ఆటో ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత స్వయంగా ఆటోలో ఎక్కి కొద్ది దూరం ఆటో నడిపి డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులతో కలసి ప్రయాణం చేశారు. వందలాది ఆటోలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, రవాణా శాఖ అధికారులు, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని జేవీస్పీ ఫంక్షన్ హాల్ వరకు ఈ ప్రదర్శన సాగింది. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతపురం జిల్లా మరియు రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన మెగా చెక్కును ఆటో డ్రైవర్లకు అందజేశారు. మొత్తం 1752 మందికి 2కోట్ల 63 లక్షల రూపాయల మెగా చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఇష్టానుసారంగా అప్పులు చేసి రాష్ట్రాన్ని కష్టాల్లోకి నెట్టారన్నారు.అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థ వంతంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఇచ్చిన హామీల మేరకు పథకాలన్నీ అమలు చేస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు కేవలం 10వేల రూపాయలు మాత్రమే ఇచ్చారని.. అది కూడా తమ పార్టీకి చెందిన వారికి మాత్రమే పథకాన్ని వర్తించేలా చూశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్ర బాబు మాత్రం ప్రస్తుతం రాష్ట్రంలో 2లక్షల 90 వేల మందికి ఈ పథకాన్ని అందిస్తున్నారని 463 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. అదేసమయంలో ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే సునీత కొన్ని సూచనలు చేశారు. ఆటో డ్రైవర్లు చాలా కష్టపడ తారని.. అయితే వారికి లైసెన్స్ లేకపోవడం వల్ల చాలా నష్టాలు జరుగుతాయన్నారు. ఇప్పుడు ఈ పథకం కూడా లైసెన్స్ లేకుంటే వర్తించదన్నారు. అంతే కాకుండా పోలీసులు ఎప్పుడైనా పట్టుకున్నప్పుడు జరిమాణాలు కూడా విధిస్తారన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ లైసెన్స్ తీసుకొని నిబంధనలను పాటిస్తూ ఆటో నడపాలన్నారు. మీరు ఆటోలు నడిపే సమయంలో కొన్ని కుటుంబాలు మీ చేతుల్లో ఉంటాయనే విషయాన్ని గుర్తించాల న్నారు. మీరు చేసే చిన్న పొరపాటు కూడా చాలా పెద్ద నష్టాన్ని ఇస్తుందన్నారు.అందుకే ఒక అమ్మగా,అక్కగా మీరు బాగుండా లన్న ఉద్దేశంతో ఈ సూచన చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిందని దీనిపై ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారన్నారు. మరోవైపు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన ఆరోపణల మీద తీవ్రంగా స్పందించారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో లబ్ధిదారులతో పదివేల రూపాయలు తీసుకుంటున్నామన్న వ్యాఖ్యల మీద తీవ్రంగా స్పందించారు. మరోసారి తప్పుడు మాటలు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. చేతనైతేని రూపించాలన్నారు. పరిటాల కుటుంబం ఒకరికి ఇచ్చే కుటుంబం కానీ.. తీసుకునే కుటుంబం కాదని ఆమె స్పష్టం చేశారు

## టిడిపి ప్రభుత్వం లో పేద ప్రజల అభ్యున్నతి ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లే సాధ్యం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్









**ఏలూరు జిల్లా ప్రతినిధి4:**దసరా కానుకతో ఆటో డ్రైవర్ల కళ్లలో ఆనందం కనిపిస్తోందని ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మార్కెట్ యాడ్ నుండి భారీ ఆటో ప్రదర్శన చెసారు సందర్భంగా ఎమ్మెల్యే రోషన్. కుమార్ ఖాకీ దుస్తులు వేసుకుని ఆటో ప్రదర్శన చేశారు ప్రదర్శన చేశారుఆటో డ్రైవర్లతో కలిసి కొత్త బస్టాండ్ వరకు భారీ ప్రదర్శనగా పాల్గొన్న ఆటో డ్రైవర్లు, టీడీపీ నాయకులు అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే సొంగా. రోషన్ కుమార్ తో తమ ఆనందాన్ని పంచుకున్నారు ఆటో డ్రైవర్ల చింతలపూడి మార్కెట్ యార్డ్ వద్ద ఆటో డ్రైవర్లతో కలిసి పథకం ప్రారంబించిన కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న రవాణా శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, నాలుగు మండలాల తాసిల్దార్లు ఎంపీడీవోలు డిప్యూటీ ఎంపీడీవోలు ఆటో డ్రైవర్ల కుటుంబాలు, నాయకులు, కార్యకర్తలు చింతలపూడి నియోజక వర్గానికి చెందిన మెగా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఇవాళ ఒ?క్కో ఆటో డ్రైవర్ కు 15వేలు ఆర్థిక సాయం అందుతోందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆనందమయం చేశారు రాష్ట్రంలో మొత్తం 2.90లక్షల మందికి 436కోట్లు చింతలపూడి నియోజ కవర్గానికి 2 కోట్ల 31 లక్ష ల 45 వేల రూపాయలు ఆటోల డ్రైవర్ల లబ్ధిదారులకు చెక్కును అందజేశారు చేకూరుతోందని గత వైసీపీ ప్రభుత్వంలో 11లక్షల కోట్లు అప్పులు పెట్టిపోయారు కానీ సీఎం చంద్రబాబు 15నెలల్లోనే ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నారుగత ప్రభుత్వం కేవలం కొంత మంది ఆటో డ్రైవర్లకు 10వేలు ఇచ్చిందని ఈ ప్రభుత్వంలో 15వేలు ప్రతి ఏటా రోషన్ కుమార్ అందజేస్తుందని రవాణా రంగం వృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం ఇదని ఎమ్మెల్యే సొంగా. రోషన్ కుమార్ తెలియజేశారు. కార్యదర్శులు ఆటో యూనియన్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ప్రారంభించిన గుమ్మనూరు ఈశ్వర్



**గుంతకల్లు అక్టోబర్ 4:**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దసరా పండుగ కానుకగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణం నందు గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆటో డ్రైవర్ల సేవలో పథకం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మొదటగా గుమ్మనూరు ఈశ్వర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి ఆటో డ్రైవర్లతో కలిసి అంబేద్కర్ సర్కిల్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తదనంతరం స్టేట్ బ్యాంక్ వరకు ఆటో డ్రైవర్లతో కలిసి ఆటోను నడుపుతూ ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ఈరోజు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు అండగా నిలవాలని ఉద్దేశంతో దాదాపుగా 2,90,234 మంది ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికి 15000 చొప్పున వారి అకౌంట్ లోకి జమ చేయడం జరిగిందని, ఈ లెక్కన ఏడాదికి దాదాపుగా 435 కోట్ల రూపాయలు ఈ పథకానికి ఖర్చు చేసినట్లు గుమ్మనూరు ఈశ్వర్ తెలియజేశారు. మన కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అండగా నిలుస్తారని ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు ఆటో డ్రైవర్ల యూనియన్ పెద్ద ఎత్తున పాల్గొనీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆటోడ్రైవర్లకు చెక్కుల పంపిణీ చేసిన ముక్కా సాయి వికాస్ రెడ్డి

**చిట్వేల్ అక్టోబర్ 4 :**రైల్వే కోడూరు తహసీల్దారు కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన ఆటోడ్రైవర్ సేవా కార్యక్రమంలో టిడిపి పార్టీ ఇంచార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"రవాణా రంగ అభివృద్ధి, ఆటో డ్రైవర్ల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. ఆటోడ్రైవర్ సేవా పథకం వాహన మిత్రులకు వరంగా మారింది" అని తెలిపారు.ఈ పథకం కింద రైల్వే కోడూరులో 1378 మంది ఆటో డ్రైవర్లకు రూ. 2 కోట్లు 6 లక్షలు 70 వేల రూపాయల ఆర్థిక సాయం ముక్కా సాయి వికాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేయబడింది.ఆయన మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , అలాగే నారా లోకేష్ కృషి వలన ఈ పథకం వాస్తవ రూపం దాల్చిందని, డ్రైవర్లకు నిజమైన భరోసా లభిస్తోందని అన్నారు.కార్యక్రమంలో పలు శాఖా అధికారులు, ఎన్డీయే కూటమి నేతలు, ఆటో డ్రైవర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు



# వెస్టిండీస్‌తో తొలి టెస్టు టీమిండియాకు సునాయాస విజయం



అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా సునాయాస విజయం సాధించింది. మూడో రోజు ఆటలో ప్రత్యర్థిని 146 పరుగులకే ఆలౌట్ చేసిన భారత జట్టు 140 పరుగుల తేడాతో విజయం సొంతం చేసుకుంది. రెండో రోజు 448 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో, ఐదు వికెట్లు మిగిలుండగానే భారత్ ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే. ఫలితంగా 286 పరుగుల లక్ష్యంతో మూడో రోజును ప్రారంభించిన వెస్టిండీస్ ఆదిలోనే ఘోరంగా తడబడింది. నేడు లంచ్ సమయానికి ముందే ఐదు వికెట్లు కోల్పోయి చిక్కుల్లో పడిందిలంచ్ తరువాత కూడా అదే తడబాటుకు లోనైన ప్రత్యర్థి జట్టు టీ బ్రేక్ వరకూ కూడా కొనసాగలేక చతికిలపడిపోయింది. వెస్టిండీస్ బ్యాటర్‌లలో ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోరును చేయగలిగారు. అలిక్ అథనేజ్ (38) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. జస్టిన్ గ్రీవ్స్ 25 పరుగులు చేశారు. క్యాంపెబెల్ 14 పరుగుల చేసి వెనుదిరిగాడు. ఇక టీమిండియా బౌలర్లలో రవీంద్ర జడేజా 4, మహ్మద్ సిరాజ్ 3, కుల్దీప్ యాదవ్ 2, వాషింగ్టన్ సుందర్ ఓ వికెట్ను తీశారు. ఈ టోర్నీలో ప్రస్తుతం భారత్ 1-0 ఆధిక్యాన్ని సాధించింది.

# కేఎల్ రాహుల్ ఆకులో అరటి పండేనా. టెస్ట్ బ్యాటింగ్ ఆర్డర్‌పై రవిశాస్త్రి సంచలన వ్యాఖ్యలు



అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో తన 11వ టెస్ట్ సెంచరీ సాధించడం ద్వారా కేఎల్ రాహుల్ తన టెస్ట్ క్రికెట్ కెరీర్‌లో అత్యుత్తమ క్యాలెండర్ సంవత్సరాన్ని నమోదు చేసుకున్నాడు. అయితే, గాయాలు, స్థిరత్వం లేకపోవడం, బ్యాటింగ్ ఆర్డర్‌లో నిరంతరం మార్పులతో అతని టెస్ట్ యావరేజ్ అతని టాలెంటుకు దూరంగా ఉన్నాయి. డిసెంబర్ 2016 నుండి అనగా 3,211 రోజుల సుదీర్ఘ విరామం తర్వాత సొంతగడ్డపై సెంచరీ సాధించాడు.ఈ మధ్యకాలంలో సొంతగడ్డపై 16 టెస్టుల్లో సెంచరీ లేకుండా పోయినప్పటికీ, విదేశాల్లో మాత్రం భారతదేశానికి నమ్మకమైన బ్యాట్స్‌మెన్‌గా బలమైన గుర్తింపును పొందాడు. విదేశీ పరిస్థితుల్లో మంచి పరుగులు చేసినప్పటికీ, రాహుల్ అస్థిరమైన ప్రదర్శనల కారణంగా తరచుగా విమర్శలు ఎదుర్కొన్నాడు. ఈ సంవత్సరం ఇంగ్లాండ్‌లో జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ వరకు ఏ సిరీస్‌లోనూ పెద్దగా రాణించలేకపోయాడు. 33 ఏళ్ల ఈ ఆటగాడు ఆ సిరీస్‌లో రెండు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలతో కలిపి తన కెరీర్‌లో తొలిసారిగా 500 పరుగులు సాధించాడు. భారత మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి, రాహుల్ సగటు ప్రదర్శనకు బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు కారణం కాదని స్పష్టం చేశారు. ఒకే స్థానంలో ఎక్కువ కాలం ఆడలేదనే అపోహను తొలగించారు. గణాంకాలను పరిశీలించిన శాస్త్రి, 2016 చివర్లో చెన్నైలో ఇంగ్లాండ్‌పై తన కెరీర్‌లో అత్యుత్తమ 199 పరుగులు సాధించి, సొంతగడ్డపై చివరి టెస్ట్ సెంచరీ సాధించినప్పటి నుండి రాహుల్ తన ఇన్నింగ్స్‌లలో ఎక్కువ భాగం టాప్ ఆర్డర్‌లో ఆడాడని పేర్కొన్నారు.రెండో రోజు లంచ్ విరామానికి ముందు కామెంట్రీ చేస్తూ రవిశాస్త్రి.. "అతను బ్యాటింగ్ ఆర్డర్‌లో పైకి కిందకు మారుతున్నాడనేది ఒక అపోహ మాత్రమే. ఎందుకంటే మీరు అతని కెరీర్‌ను పరిశీలిస్తే, అతను ఓపెనర్‌గా ఆడినప్పటి నుండి (2016 ఇంగ్లాండ్‌పై) 94 ఇన్నింగ్స్‌లలో ఓపెనర్‌గా ఆడాడు. ఆ కాలంలో మొత్తం 110 ఇన్నింగ్స్‌లు ఉన్నాయి. కాబట్టి, 90 శాతం సమయం అతను ఇన్నింగ్స్ ఓపెన్ చేశాడు. ఇది వైట్-బాల్ క్రికెట్‌లో ఉన్న గందరగోళం వల్ల కొంత గందరగోళం ఏర్పడుతుంది" అని ఆయన అన్నారు.ఈ సంవత్సరంలో తన మూడవ సెంచరీని సాధించినప్పటికీ, శుక్రవారం లంచ్ తర్వాత మొదటి బంతికి అవుట్ అవ్వడం ద్వారా విండీస్ బౌలింగ్‌కు వ్యతిరేకంగా పెద్ద స్కోరును సాధించడంలో రాహుల్ విఫలమయ్యాడు. రవిశాస్త్రి వ్యాఖ్యలు కేఎల్ రాహుల్ టెస్ట్ కెరీర్‌పై ఉన్న కొన్ని అపోహలను తొలగించాయి. అతని ప్రదర్శనను మరింత స్పష్టంగా అర్థం చేసుకోవడానికి సహాయపడతాయి.

# ఆస్ట్రేలియాలో వన్డే సిరీస్ రంగంలోకి రోహిత్, విరాట్




గాయం కారణంగా హార్దిక్ పాండ్యా, రిషభ్ పంత్ ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండరు. శుభ్‌మన్ గిల్ ఇప్పటికే వరుస మ్యాచులతో అలసిపోయాడు. ఆసియా కప్ తరువాత మూడు రోజుల వ్యవధి తరువాత వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌లో బరిలోకి దిగాడు. దీంతో, అతడికి ఆస్ట్రేలియా టూర్ నుంచి మినహాయింపును ఇచ్చే అవకాశం కనిపిస్తుంది. ఇక రోహిత్ నాయకత్వ పటిమ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పటివరకూ అతడు కెప్టెన్‌గా తక్కువ వైఫల్యాలనే ఎదుర్కొ అతడు కెప్టెన్‌గా తక్కువ వైఫల్యాలనే ఎదుర్కొన్నాడు. ప్రస్తుతం టెస్టులు, టీ20 నుంచి రోహిత్, విరాట్ ఇద్దరూ తప్పుకున్నాడు. అంతర్జాతీయ వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగుతున్నారు. ఇక ఈ సీజన్‌లో ఆరు వన్డేలు మాత్రమే ఉన్నాయి. మూడు ఆస్ట్రేలియాలో జరగనుండగా మరో మూడు న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరగనున్నాయి. అయితే, వచ్చే ఏడాది జరగనున్న టీ20 వరల్డ్ కప్‌పై భారత్ దృష్టి పెట్టింది. వీలైనన్ని డబ్ల్యూటీసీ పాయింట్స్ స్కోర్ చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఫ్లయింగ్ క్యాచ్ పట్టిన నితీశ్ రెడ్డి




నితీశ్ కళ్లు చెదిరే క్యాచ్ పట్టాడు. ఎడమ వైపు గాలిలో డైవ్ చేస్తూ ఆ క్యాచ్ అందుకున్నాడు. సిరాజ్ బౌలింగ్‌లో చంద్రపాల్ కొట్టిన షాట్‌ను నితీశ్ పట్టేశాడు. ఫ్లయింగ్ క్యాచ్ పట్టిన నితీశ్ రెడ్డి.. వీడియోఅహ్మదాబాద్: ఇండియాతో జరుగుతున్న ఫస్ట్ టెస్ట్ సెకండ్ ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ ఎదురీదుతోంది. సిరాజ్ బౌలింగ్‌లో ఓపెనర్ తగన్‌రైన్ చంద్రపాల్ భారీ షాట్‌కు ప్రయత్నించి క్యాచ్ ఔట్ అయ్యాడు. స్క్వేర్ లెగ్‌లో ఉన్న నితీశ్ కుమార్ రెడ్డి) అద్భుతమైన రీతిలో ఆ క్యాచ్‌ను అందుకున్నాడు. ఎడమ వైపుకు గాలిలో డైవ్ చేస్తూ నితీశ్ ఆ క్యాచ్ పట్టాడు.తాజా సమాచారం ప్రకారం వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 18 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 43 రన్స్ చేసింది. జడేజా రెండు, కుల్దీప్, సిరాజ్ వికెట్లు తీసుకున్నారు. ఇండియా ఫస్ట్ ఇన్నింగ్స్‌ను 448 రన్స్‌కు డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇండియాకు 286 రన్స్ ఆధిక్యం లభించింది.

# ఈ స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేస్తే నెలకు రూ.61,000



అనేక ప్రభుత్వ పథకాలు పోస్ట్ ఆఫీస్ కింద నడుస్తాయి. వాటిలో ఒకటి పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్. ఇది ప్రజలను లక్షాధికారులను చేయగల పథకం, కానీ క్రమం తప్పకుండా పెట్టుబడులు పెట్టడం అవసరం. ఇది చాలా కాలంగా ఆకర్షణీయమైన వడ్డీ చెల్లింపు పథకం. ఇది పన్ను ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఈ పథకం గురించి, దీనిలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు ప్రతి నెలా గణనీయమైన మొత్తాన్ని ఎలా సంపాదించవచ్చో మరింత తెలుసుకుందాం. పీపీఎఫ్ ఒక అద్భుతమైన పెట్టుబడి ఎంపిక. మీరు 15o5o5 పెట్టుబడి వ్యూహాన్ని అవలంబించి 25 సంవత్సరాలలో రూ.1.03 కోట్ల కార్పస్‌ను కూడబెట్టుకోవచ్చు. ఈ మొత్తంపై వచ్చే వడ్డీ నెలకు రూ.61,000 సంపాదించవచ్చు.పీపీఎఫ్ స్కీమ్‌పై వడ్డీరేటుపబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ వార్షిక వడ్డీ రేటు 7.1% అందిస్తుంది. పీపీఎఫ్‌లో పెట్టుబడి పెట్టడం ద్వారా ఆదాయపు పన్ను చట్టం 80%జ% ప్రకారం రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు పొందవచ్చు. ఇది పన్నును తగ్గిస్తుంది.పీపీఎఫ్ పథకంతో లక్షాధికారి ఎలా అవుతారు?మీరు మీ పదవీ విరమణలో గణనీయమైన మొత్తాన్ని కూడా కోరుకుంటే, (పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్) 15o5o5 వ్యూహం మీకు అద్భుతమైన ప్రణాళిక కావచ్చు. ఈ పథకానికి కనీస మెచ్యూరిటీ వ్యవధి 15 సంవత్సరాలు. మీరు పీపీఎఫ్‌లో వరుసగా 15 సంవత్సరాలు పెట్టుబడి పెట్టి, ఆపై రెండు ఐదు సంవత్సరాల పొడిగింపులు తీసుకుంటే మీరు 25 సంవత్సరాలలో సుమారు రూ.1.03 కోట్ల కార్పస్‌ను నిర్మించుకోవచ్చు. ఈ కార్పస్ మీకు నెలకు సుమారు రూ.61,000 సంపాదించవచ్చు.ప్రతి సంవత్సరం మొదటి 15 సంవత్సరాలు (15రూ.1.5 లక్షలు) డిపాజిట్ చేయడం ద్వారా మీరు రూ.22.5 లక్షలు పెట్టుబడి పెడతారు. 7.1% వడ్డీ రేటుతో కార్పస్ 15 సంవత్సరాల తర్వాత రూ.40.68 లక్షలకు పెరుగుతుంది. దీనివల్ల రూ.8.18 లక్షల వడ్డీ వస్తుంది. దీని తర్వాత మీరు ఈ మొత్తాన్ని మరో ఐదు సంవత్సరాలు కొత్త పెట్టుబడులు పెట్టకుండా వదిలేస్తే, 20 సంవత్సరాల తర్వాత మీకు రూ.57.32 లక్షలు సమకూరుతాయి. అందులో రూ.16.64 లక్షలు వడ్డీ ద్వారా సంపాదిస్తారు. మీరు ఈ మొత్తాన్ని మరో ఐదు సంవత్సరాలు ఉంచుకుంటే, మొత్తం రూ.80.77 లక్షలు అవుతుంది. ఇందులో రూ.23.45 లక్షలు మీ పొదుపు నుండి వచ్చే అదనపు మొత్తం అవుతుంది. అయితే, మీరు మరో 10 సంవత్సరాల పాటు ఏటా రూ.1.5 లక్షలు జోడించడం కొనసాగిస్తే, మొత్తం మొత్తం రూ.1.03 కోట్లకు చేరుకుంటుంది.రూ.61,000 పెన్షన్25 సంవత్సరాలు పూర్తి చేసిన తర్వాత, మీరు మీ %ప్రాఫీ% ఖాతాలో రూ.1.03 కోట్ల నిధిని కొనసాగించవచ్చు. ఈ మొత్తం మీకు ప్రతి సంవత్సరం 7.1% వడ్డీని సంపాదిస్తుంది. ప్రతి సంవత్సరం 7.1% వడ్డీతో, మీరు సుమారు రూ. 7.31 లక్షలు జమ చేస్తారు. అంటే మీరు నెలకు సుమారు రూ. మరో ఐదు సంవత్సరాలు కొత్త పెట్టుబడులు 60,941 సంపాదించవచ్చు. ముఖ్యమైన విషయం ఏమిటంటే మీ అసలు నిధి రూ.1.03 కోట్లు అలాగే ఉంటాయి.ఎప్పుడు పెట్టుబడి పెట్టాలిఈ ప్రభుత్వ పథకంలో ఎవరైనా ఎప్పుడైనా పెట్టుబడి పెట్టవచ్చు. గణనీయమైన మొత్తాన్ని పొందవచ్చు. మైనర్ పెట్టుబడి పెట్టాలనుకుంటే, వారు తమ తల్లిదండ్రుల సహాయంతో అలా చేయవచ్చు. ఖాతా తెరవడానికి అవసరమైన కనీస మొత్తం రూ. 500. ఉమ్మడి ఖాతాను తెరవడానికి అనుమతి లేదు.


# మళ్లీ 81 వేలపైకి సెన్సెక్స్



వరుసగా రెండో రోజూ లాభాల్లో సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. మెటల్, టెలికాం సూచీలకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు కూడా సూచీల్లో జోష్ పెంచింది. 600 పాయింట్ల శ్రేణిలో కదలాడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 81 వేల పాయింట్ల పైకి చేరుకున్నది. వారాంతం ట్రేడింగ్ ముగిసే సరికి 223.86 పాయింట్లు అందుకొని 81,207.17 వద్ద స్థిరపడింది.శుక్రవారం 2,710 షేర్లు లాభాల్లో ముగియగా, 1,490 సూచీలు నష్టపోయాయి. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 57.95 పాయింట్లు అందుకొని 24,894.25 వద్ద స్థిరపడింది. మొత్తం మీద ఈవారంలో సెన్సెక్స్ 780.71 పాయింట్లు, నిఫ్టీ 239.55 పాయింట్ల చొప్పున అధికమయ్యాయి. మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్ సూచీలు ఆకట్టుకోవడం, ఈ నెలలోనే అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం కూడా సూచీలకు కలిసొచ్చిందని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. సూచీల్లో టాటా స్టీల్ అత్యధికంగా 3.40 శాతం ఎగబాకి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతో పాటు పవర్ గ్రిడ్, యాక్సిస్ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్, లార్సెన్ అండ్ టుబ్రో, భారత్ ఎలక్ట్రానిక్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, టెక్ మహీంద్రా, మారుతి, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా మెటల్ అత్యధికంగా 1.85 శాతం ఎగబాకింది.ఫారెక్స్ రిజర్వులు డౌన్‌గత కొన్ని వారాలుగా పెరుగుతూ వచ్చిన విదేశీ మారకం నిల్వలు భారీగా తరిగిపోయాయి. సెప్టెంబర్ 26తో ముగిసిన వారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 2.3 బిలియన్ డాలర్లు కరిగిపోయి 700.236 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అంతక్రితం వారంలోనూ రిజర్వులు తరిగిపోయాయి. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ పడిపోవడం వల్లనే విదేశీ నిల్వలు తగ్గాయని రిజర్వుబ్యాంక్ తన వారాంతపు సమీక్షలో వెల్లడించింది.గత వారంలో 4.393 బిలియన్ డాలర్లు తగ్గి 581.757 బిలియన్ డాలర్లకు పడిపోయాయని తెలిపింది. అలాగే గోల్డ్ రిజర్వులు కూడా 2.238 బిలియన్ డాలర్లు తగ్గి 95.017 బిలియన్ డాలర్లకు పడిపోగా, స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 90 మిలియన్ డాలర్లు తగ్గి 18.789 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని తెలిపింది.

# పాత విధానానికి గుడ్‌బై ఇక కొన్ని గంటల్లోనే చెక్ క్లియరెన్స్



ఆర్బీఐ ఈ కొత్త విధానాన్ని రెండు దశల్లో అమలు చేయనుంది. మొదటి దశ అక్టోబర్ 4, 2025 నుంచి మొదలవుతుంది. రెండో దశ జనవరి 3, 2026 నుంచి అమలు చేయనున్నారు. ఈ కొత్త విధానం చెక్‌రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకింగ్ విధానంలో కీలక మార్పులు తీసుకువస్తోంది. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు నిబంధనలలో మార్పులు తీసుకువస్తోంది. ముఖ్యంగా ఏదైనా చెక్ క్లియరెన్స్ కావాలంటే రెండు, మూడు రోజుల సమయం పట్టేది. కానీ ఇప్పుడు కొన్ని గంటల్లోనే క్లియరెన్స్ కానుంది. శనివారం నుండి భారతదేశంలో చెక్కు క్లియరింగ్ వ్యవస్థ చాలా వేగంగా మారుతుంది. బ్యాచ్-ఆధారిత ప్రక్రియ నుండి నిరంతర క్లియరింగ్, రియలైజేషన్ తర్వాత సెటిల్మెంట్‌కు మారుతుంది. అంటే చెక్కుల నుండి నిధులు సాధారణ ఒకటి నుండి రెండు పని దినాలకు బదులుగా కొన్ని గంటల్లోనే మీ బ్యాంక్ ఖాతాకు చేరుతాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకింగ్ విధానంలో కీలక మార్పులు తీసుకువస్తోంది. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు నిబంధనలలో మార్పులు తీసుకువస్తోంది. ముఖ్యంగా ఏదైనా చెక్ క్లియరెన్స్ కావాలంటే రెండు, మూడు రోజుల సమయం పట్టేది. కానీ ఇప్పుడు కొన్ని గంటల్లోనే క్లియరెన్స్ కానుంది. శనివారం నుండి భారతదేశంలో చెక్కు క్లియరింగ్ వ్యవస్థ చాలా వేగంగా మారుతుంది. బ్యాచ్-ఆధారిత ప్రక్రియ నుండి నిరంతర క్లియరింగ్, రియలైజేషన్ తర్వాత సెటిల్మెంట్‌కు మారుతుంది. అంటే చెక్కుల నుండి నిధులు సాధారణ ఒకటి నుండి రెండు పని దినాలకు బదులుగా కొన్ని గంటల్లోనే మీ బ్యాంక్ ఖాతాకు చేరుతాయి.అక్టోబర్ 4న అధికారికంగా అమలులోకి రాకముందే శుక్రవారం కొత్త చెక్ క్లియరెన్స్ సిస్టమ్ ట్రయల్ రన్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షెడ్యూల్ చేసింది. కొత్త విధానం ప్రకారం, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఒకే ప్రెజెంటేషన్ సెషన్‌లో బ్యాంకు శాఖలలో జమ చేసిన అన్ని చెక్కులను స్కాన్ చేసి, ముగింపు రోజు కోసం వేచి ఉండటానికి బదులుగా, తక్షణమే సెంట్రల్ క్లియరింగ్ హౌస్‌కు పంపుతారు. క్లియరింగ్ హౌస్, "చెక్ ఇమేజ్‌లను నిరంతర ప్రాతిపదికన డ్రాయీ బ్యాంకులకు విడుదల చేస్తుంది. డ్రాయీ బ్యాంకుకు చెక్ ఇమేజ్ వచ్చిన తర్వాత చెక్ క్లియర్ అవుతుందా లేదా అని నిర్ధారించడానికి సాయంత్రం 7 గంటల వరకు సమయం ఉంటుంది.అక్టోబర్ 4న అధికారికంగా అమలులోకి రాకముందే శుక్రవారం కొత్త చెక్ క్లియరెన్స్ సిస్టమ్ ట్రయల్ రన్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షెడ్యూల్ చేసింది. కొత్త విధానం ప్రకారం, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఒకే ప్రెజెంటేషన్ సెషన్‌లో బ్యాంకు శాఖలలో జమ చేసిన అన్ని చెక్కులను స్కాన్ చేసి, ముగింపు రోజు కోసం వేచి ఉండటానికి బదులుగా, తక్షణమే సెంట్రల్ క్లియరింగ్ హౌస్‌కు పంపుతారు. క్లియరింగ్ హౌస్, "చెక్ ఇమేజ్‌లను నిరంతర ప్రాతిపదికన డ్రాయీ బ్యాంకులకు విడుదల చేస్తుంది. డ్రాయీ బ్యాంకుకు చెక్ ఇమేజ్ వచ్చిన తర్వాత చెక్ క్లియర్ అవుతుందా లేదా అని నిర్ధారించడానికి సాయంత్రం 7 గంటల వరకు సమయం ఉంటుంది.చెక్‌ల భద్రతను పెంచడానికి రిజర్వ్ బ్యాంక్ పాజిటివ్ పే సిస్టమ్‌ను తప్పనిసరి చేసింది. ఈ విధానంలో రూ.50,000 కంటే ఎక్కువ విలువైన చెక్‌ల కోసం కస్టమర్లు ముందుగానే కొన్ని వివరాలు బ్యాంకుకు సమర్పించాలి. వాటిలో అకౌంట్ నంబర్, చెక్ నంబర్, చెక్ తేదీ, చెక్ మొత్తం లబ్ధిదారుడి పేరు తెలియజేయాలి. ఈ వివరాలను చెక్ డిపాజిట్ చేయడానికి కనీసం 24 పని గంటల ముందు బ్యాంకుకు ఈ-మెయిల్ ద్వారా పంపించాలి.చెక్‌ల భద్రతను పెంచడానికి రిజర్వ్ బ్యాంక్ పాజిటివ్ పే సిస్టమ్‌ను తప్పనిసరి చేసింది. ఈ విధానంలో రూ.50 ,000 కంటే ఎక్కువ విలువైన చెక్‌ల కోసం కస్టమర్లు ముందుగానే కొన్ని వివరాలు బ్యాంకుకు సమర్పించాలి. వాటిలో అకౌంట్ నంబర్, చెక్ నంబర్, చెక్ తేదీ, చెక్ మొత్తం లబ్ధిదారుడి పేరు తెలియజేయాలి. ఈ వివరాలను చెక్ డిపాజిట్ చేయడానికి కనీసం 24 పని గంటల ముందు బ్యాంకుకు ఈ-మెయిల్ ద్వారా పంపించాలి.బ్యాంక్ వాటిని ధృవీకరించిన తర్వాత చెక్ వివరాలు సరిపోలితే క్లియర్ అవుతుంది. ఒకవేళ వివరాలు సరిపోలకపోతే చెక్ తిరస్కరించబడుతుంది. మీరు మళ్లీ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.

# 'కాంతార ఛాప్టర్ 1' మూవీలో 'భూత కోల' ప్రదర్శనపై వివాదం



ఎదర్శకుడు మరియు నటుడు రిషబ్ శెట్టి క్రియేట్ చేసిన సంచలన చిత్రం 'కాంతార', దేశవ్యాప్తంగా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. రూ.400 కోట్లకు పైగా వసూళ్ళు సాధించి బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ సినిమా కి ప్రీక్వెల్‌గా వచ్చిన 'కాంతార ఛాప్టర్ 1' కూడా భారీ ఓపెనింగ్స్‌తో దూసుకుపోతోంది. కానీ ఈ సినిమాల విజయం కన్నా వాటిలో చూపిన భూతకోల ప్రదర్శనపై వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. 'కాంతార' సినిమాలోని 'వరాహ రూపం' పాటలో రిషబ్ శెట్టి భూతకోల ప్రదర్శన ఇస్తాడు. ఆ నృత్యానికి అద్భుత స్పందన లభించడంతో పాటు, అదే పెర్ఫార్మెన్స్‌కు అతడికి నేషనల్ అవార్డు కూడా దక్కింది. కానీ ఈ నాట్యరూపాన్ని కొందరు కళారూపంగా చూస్తుంటే, మరికొందరు దైవారాధన ప్రక్రియ గా గౌరవిస్తారు. నిజానికి భూతకోల అనేది కేవలం నృత్యం మాత్రమే కాదు. ఇది తులు భాషా ప్రజల దైవ నమ్మకాలకు భాగంగా చేసే సంప్రదాయ ఆరాధనా విధానం. భూత అంటే పంచభూతాలు. ఈ భూతకోలలో మూడు ప్రధాన విభాగాలు ఉంటాయి. ప్రకృతి శక్తులు: పంజుర్లి, గుళిగ, మల్లరాయ, జుమాది, చారిత్రక వీరులు : కొరగజ్జ, అణ్ణప్ప, పూర్వీకులు : గ్రామ దేవతలుగా నమ్మబడే వారి ఆరాధన. ఇవి భరతనాట్యం, కూచిపూడి, కథక్ లాంటి నృత్యాలకు భిన్నంగా, కేవలం కర్ణాటక తుళుబెల్ట్ ప్రాంతాల్లో మాత్రమే ప్రదర్శించబడతాయి. ఇతర ప్రాంతాల్లో ప్రదర్శించడం స్థానిక సంప్రదాయాలకు వ్యతిరేకంగా భావిస్తారు. ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన ఓ ఈవెంట్‌లో భూతకోల ప్రదర్శన ఏర్పాటు చేయడం పై కొన్ని వర్గాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఇది దైవారాధన కాదని, ఆత్మలను ఆరాధించే తంత్రిక ప్రక్రియ అని వాదనలు వినిపించాయి. ఇది ప్రజల్లో మరింత అపోహలు, అయోమయాన్ని కలిగించాయి. 'కాంతార'లోని వరాహ రూపం చూసి చాలామంది దీన్ని విష్ణుమూర్తి వరాహ అవతారంగా భావించారు. కానీ కథానుసారం ఇది పంజుర్లి అనే స్థానిక దైవం రూపం. పౌరాణికంగా దీనికి ఒక కథనముంది. పార్వతీదేవి పెంచిన పంది పిల్ల (పంజుర్లి) అల్లరి చేస్తుండటంతో శివుడు దానిని చంపబోయి, చివరికి క్షమించి అడవుల్లో విడిచిపెడతాడు. స్థానికుల నమ్మకం ప్రకారం, అది భూమిని నాశనం చేసే అడవి పందుల నుంచి పంటలను కాపాడుతుంది. అంటే ఇది ఒక గ్రామ దేవత రూపం , విష్ణువుతో సంబంధం లేనిది. ప్రతి ప్రాంతీయ సంప్రదాయానికి ప్రత్యేకత , పూజా విధానం ఉంటుంది. వాటిని పూర్తిగా అర్థం చేసుకోకుండా వైవిధ్యమైన నృత్యాలు, ఆరాధనలు ఒక్కటేనన్న భ్రమ కలగడం వల్లే ఈ రకమైన చర్చలు, విమర్శలు ఎదురవుతున్నాయి.

# ఓటీటీలోకి తేజసజ్జా 'మిరాయ్' స్ట్రీమింగ్ ఎక్కడంటే!



టాలీవుడ్ యువ నటుడు తేజ సజ్జా కథా నాయకుడిగా నటించి సూపర్ హిట్ అందు కున్న చిత్రం మిరాయ్. ఈ సినిమాలో మంచు మనోజ్ కీలక పాత్రలో నటించగా.. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వం వహించాడు. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం అక్టోబర్ 10 నుంచి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కళింగ యుద్ధానంతరం రక్తపాతాన్ని చూసి వైరాగ్యభావాన్ని పొందిన అశోకుడు, సమస్త సామ్రాజ్యాన్నీ పరిత్యజించి సన్యసించాలని నిర్ణయించుకుంటాడు. ఇందులో భాగంగా తనలోని దైవీక శక్తులన్నింటినీ తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి, వాటి రక్షణార్థం ఎనిమిది గ్రంథాలను ఎనిమిదిమంది యోధులకు అందజేస్తాడు. ఒక పుస్తకాన్ని మాత్రం ఓ ఆశ్రమానికి అందిస్తాడు. అవి దుష్టులకు చేరితే సృష్టికే అనర్థం అని తెలియజేస్తాడు. అశోకుడి ఆజ్ఞానుసారం ఆ గ్రంథాలు ఆయా ప్రదేశాల్లో తరతరాలుగా రక్షణ పొందుతూ ఉంటాయి. వాటిని కైవసం చేసుకోవాలని ప్రయత్నించి ప్రతి దుష్టశక్తీ అంత మైపోతూ ఉంది. ఈ క్రమంలో తాంత్రిక విద్యల లో నిష్ణాతుడు, భగవంతుడి సృష్టిమీదే కోపాన్ని పెంచుకున్న దుర్మార్గుడు, అతి బలవంతుడూ అయిన బ్లాక్‌స్వార్డ్ అమరత్వ సిద్ధి కోసం ఆ తొమ్మిది గ్రంథాలనూ కైవసం చేసుకోవాలనుకుంటాడు. ఈ విషయాన్ని ముందుగానే తన దివ్యదృష్టితో కనుకొన్న తొమ్మిదవ గ్రంథం రక్షకురాలు అంబిక(శ్రియ శరణ్) మిగతా ఎనిమిది గ్రంథాల రక్షకులనూ ముందుగానే హెచ్చరిస్తుంది. కానీ వాళ్లు బ్లాక్‌స్వార్డ్‌ను తేలిగ్గా తీసుకుంటారు. వాడు ఎప్పటికైనా ఎనిమిది గ్రంథాలనూ కైవసం చేసుకొని తొమ్మిదో గ్రంథంకోసం తన దగ్గరకే వస్తాడని ముందే గ్రహించిన అంబిక.. అగస్త్యమహామునిని ఆశ్రయిస్తుంది. ఆ బ్లాక్ స్వార్డ్‌ను చంపే శక్తి తన కడుపులో పెరుగుతున్న బిడ్డకే ఉన్నదన్న విషయం అగస్త్యుని ద్వారా తెలుసుకున్న అంబిక.. అగస్త్యుని సూచన మేరకు ఆ బిడ్డ పుట్టగానే, కాశీలో వదిలి వెళ్లిపోతుంది. అలా అనాథగా పెరిగిన వేద(తేజ సజ్జా)కు 24 ఏళ్లు వస్తాయి. అనుకున్నట్టే బ్లాక్ స్వార్డ్ ఎనిమిది గ్రంథాలనూ కైవసం చేసుకొని తొమ్మిదో గ్రంథం కోసం ప్రయత్నిస్తున్న సమయంలో కొన్ని నాటకీయ పరిణామాలవల్ల వేదకు తన జన్మ రహస్యం తెలుస్తుంది. హిమాలయాల్లో నరమానవులు సైతం ప్రవేశించలేని ప్రదేశంలో నిక్షిప్తమై ఉన్న 'మిరాయ్'ని సాధిస్తే తప్ప బ్లాక్ స్వార్డ్‌ను మట్టుపెట్టలేమని తెలుసుకుంటాడు. మరి వేదా 'మిరాయ్'ని ఎలా సాధించాడు? వేదా సూపర్ యోధాగా ఎలా మారాడు? బ్లాక్ స్వార్డ్‌ని ఎలా అంతం చేశాడు? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

# నిరాడంబరంగా నిశ్చితార్థం పెళ్లితో ఒకటవ్వబోతున్న విజయ్ దేవరకొండ, రష్మిక

## వచ్చే ఏడాది ఫిబ్రవరిలో పెళ్లి



టాలీవుడ్ క్రేజీ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా త్వరలో వివాహబంధంలోకి అడుగుపెట్టనున్నారు. ఇరు కుటుంబాలు, వారి కొద్దిమంది బంధువులు, శ్రేయోభిలాషుల సమక్షంలో వీరి నిశ్చితార్థం శుక్రవారం హైదరాబాద్‌లో నిరాడంబరంగా జరిగింది. ఈ విషయాన్ని వారి సన్నిహితులు స్వయంగా ప్రకటించారు. విజయ్, రష్మికల వివాహం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్నదని సమాచారం. వీరు తొలిసారి జంటగా నటించిన సినిమా 'గీత గోవిందం'. ఆ సినిమాలో వీరిద్దరి జంట ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నది. తెరపై వీరిద్దరి కెమిస్ట్రీ కూడా అద్భుతంగా వర్కవుట్ అయింది. ఆ తర్వాత 'డియర్ కామ్రేడ్' సినిమాలోనూ వీరిద్దరూ ఆకట్టుకున్నారు. ఈ సినిమాలో వీరిద్దరూ నటించిన కొన్ని సన్నివేశాలు ఇప్పటికీ సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉన్నాయి. మళ్లీ ఈ జంట కలిసి నటించే సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నిజానికి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నట్టు చాలారోజులుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. వాటికి బలాన్నిస్తూ పలు వెకేషన్స్‌లో ఈ జంట సందడి చేసిన ఫొటోలు కూడా మీడియాలో దర్శనమిచ్చాయి. వీరిపై వస్తున్న వార్తలను ఏనాడూ వీరు ఖండించకపోవడం గమనార్హం. శుక్రవారం జరిగిన వీరి నిశ్చితార్థంతో ఆ వార్తలన్నీ నిజమే అని తేలిపోయింది. ఏది ఏమైనా తెరపై అభిమాన జంట.. నిజజీవితంలోనూ ఒకటవ్వడం

# బ్లాక్ డ్రెస్‌లో అందాల సెగలు మృణాల్



అందాల ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు తన అంద చందాలతో ఎంతో మంది మదిని దోచుకుంది. తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అందాల ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు తన అంద చందాలతో ఎంతో మంది మదిని దోచుకుంది. తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అందాల ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు తన అంద చందాలతో ఎంతో మంది మదిని దోచుకుంది. తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. బుల్లితెరపై సీరియల్ ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. సీరియల్ ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకొని, సిల్వర్ స్క్రీన్ పైకి అడుగు పెట్టి తన నటనతో ప్రతి ఒక్కరి మనసు దోచుకుంది. బుల్లితెరపై సీరియల్ ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. సీరియల్ ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకొని, సిల్వర్ స్క్రీన్ పైకి అడుగు పెట్టి తన నటనతో ప్రతి ఒక్కరి మనసు దోచుకుంది. సీతారామం మూవీతో టాలీవుడ్ అభిమానుల ఫేవరెట్ అయిపోయింది ఈ బ్యూటీ. ఈ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకొని వరసగా సినిమా ఆఫర్స్ అందుకుంది. తర్వాత ఫ్యామిలీ స్టార్, హాయ్ నాన్న పలు సినిమా చేసి తన కంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. సీతారామం మూవీతో టాలీవుడ్ అభిమానుల ఫేవరెట్ అయిపోయింది ఈ బ్యూటీ. ఈ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకొని వరసగా సినిమా ఆఫర్స్ అందుకుంది. తర్వాత ఫ్యామిలీ స్టార్, హాయ్ నాన్న పలు సినిమా చేసి తన కంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. హాయ్ నాన్న సినిమాతో మంచి హిట్ అందుకున్న ఈ బ్యూటీ, ఫ్యామిలీ స్టార్ మూవీతో ఫ్లాప్ అందుకుంది. ఇక ఈ మూవీతో ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ కోలీవుడ్ చక్కేసింది ఈ చిన్నది. హాయ్ నాన్న సినిమాతో మంచి హిట్ అందుకున్న ఈ బ్యూటీ, ఫ్యామిలీ స్టార్ మూవీతో ఫ్లాప్ అందుకుంది. ఇక ఈ మూవీతో ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ కోలీవుడ్ చక్కేసింది ఈ చిన్నదిఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా బ్లాక్ డ్రెస్, తన అంద చందాలతో అందినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా బ్లాక్ డ్రెస్, తన అంద చందాలతో అందినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# సందీప్ రెడ్డి వంగా మరో సంచలనమే



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాజాసాబ్ చిత్రీకరణ చివరి దశకు చేరుకున్నట్లు సమాచారం. ఇటీవల విడుదలైన ట్రైలర్ సైతం ఆకట్టుకుంది. ఈ చిత్రానికి సంబంధించి వరుస అప్డేట్స్ త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఈ సినిమా కాకుండా డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ చిత్రంలో నటిస్తున్నారు. అలాగే సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్లో స్పిరిట్ మూవీ చేయనున్నారు. కొన్ని రోజుల తర్వాత ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానుంది. ఇప్పటికే అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాలతో సెన్సేషన్ క్రియేట్ చేసిన సందీప్ రెడ్డి.. ఇప్పుడు ప్రభాస్ హీరోగా ఎలాంటి సునామీ సృష్టించనున్నారో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసిన సందీప్.. లొకేషన్స్ ఫిక్స్ చేస్తున్నాడట. ఈ సినిమాకు సంబంధించి ఏదోక న్యూస్ నెట్టింట వైరలవుతుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించి ఓ క్రేజీ న్యూస్ ఇప్పుడు తెగ హల్చల్ చేస్తుంది. లేటేస్ట్ టాక్ ప్రకారం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ నవంబర్ 5 నుంచి స్టార్ట్ కానుందట. అలాగే ఈ చిత్రంలో మలయాళీ భామ మడొన్నా సెబాస్టియన్ కీలకపాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించే ప్రభాస్ తండ్రిగా మెగాస్టార్ చిరంజీవి కనిపించనున్నారని టాక్ వినిపిస్తుంది. దీంతో ఈ మూవీపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఇక ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి మరో అప్డేట్ నెట్టింట హల్చల్ చేస్తుంది. అదేంటంటే.. ఇందులో బాలీవుడ్ హీరో వివేక్ ఒబెరాయ్ విలన్ గా నటించనున్నాడట. హీరోగా అనేక చిత్రాల్లో మెప్పించిన వివేక్.. ఇప్పుడు స్పిరిట్ చిత్రంలో విలన్ పాత్రలో నటించనున్నాడు. ఇప్పటికే పలు సినిమాల్లో విలన్ పాత్రలలో నటించారు వివేక్. క్రిష్ 3, వివేకం, వినయ విధేయ రామ చిత్రాల్లో ఆయన నటించారు. చాలా కాలం తర్వాత ఇప్పుడు స్పిరిట్ మూవీతో ఆడియన్స్ ముందుకు రాబోతున్నారు.

# కెప్టెన్సీ టాస్క్‌లో మోసమా రీతూ డీమాన్ పై కళ్యాణ్ ఫైర్



బిగ్‌బాస్ తెలుగు సీజన్ 9 తాజా ఎపిసోడ్‌లో డ్రామా చోటు చేసుకుంది. కెప్టెన్సీ టాస్క్‌లో రీతూ చౌదరి, డీమాన్ కలిసి కళ్యాణ్‌ను గేమ్ నుండి తొలగించడంపై హౌస్‌లో యుద్ధ వాతావరణం అలముకుంది. "ఒకడి కష్టాన్ని దొబ్బడం కాదు.. నన్ను మోసం చేయలేదా.. ఇది మోసమే!" అంటూ కళ్యాణ్ తీవ్రంగా స్పందించాడు. బిగ్‌బాస్ ఇచ్చిన టాస్క్ ప్రకారం, ఇంటి సభ్యులు మ్యూజిక్ వచ్చినప్పుడు డ్యాన్స్ చేస్తూ ఉండాలి. అదే సమయంలో నామినేటెడ్ కంటెండర్స్ (కళ్యాణ్, రీతూ, రాము, ఇమ్మానుయేల్) ఎవరైనా డ్యాన్స్ చేసే సమయంలో గొడుగును రెడ్ స్క్వేర్ నుంచి బ్లూ స్క్వేర్‌కి తీసుకెళ్లి గేమ్‌లో కొనసాగాలి. డ్యాన్సర్లు గొడుగు పుష్ చేయడాన్ని అడ్డుకుంటే గేమ్ నిబంధనల ప్రకారం కంటెండర్‌లలో ఒకరిని ఎలిమినేట్ చేయాలి. స్టార్టింగ్‌లో కళ్యాణ్‌తో ఒప్పందం చేసుకున్నట్లు కనిపించిన రీతూ, గేమ్ మొదలయ్యే సమయానికి తన స్ట్రాటజీ మార్చింది. "కళ్యాణ్ ఉంటే నాకు కెప్టెన్సీ రాదు" అంటూ డీమాన్ చెవిలో ఊదింది. డీమాన్ అదే దిశగా సాగిపోయి మొదటి రౌండ్‌లోనే కళ్యాణ్‌ను రేసు నుంచి తొలగించాడు. కళ్యాణ్ ఆశ్చర్యానికి గురవుతూ, తన నమ్మకాన్ని చంపారనే భావనతో హౌస్‌లో మౌనంగా పోయాడు. రీతూ, డీమాన్ చేసిన నాటకంకి శ్రీజ కూడా సపోర్ట్‌గా ఉండటంతో, కళ్యాణ్ కాస్త ఎమోషనల్ అయ్యాడు. టాస్క్ ముగిసిన తర్వాత, రీతూ వచ్చి "సారీ" అన్నప్పటికీ కళ్యాణ్ తేలికగా తీసుకోలేదు. "నన్ను తీసేయమని నువ్వే అన్నావ్ కదా.. చెయ్ తీయ్!" అంటూ అసహనం వ్యక్తం చేశాడు. రీతూ ఎంతగా ఓదార్చినా, కళ్యాణ్ మాత్రం "నువ్వు నాకు ఫ్రెండ్ కాదు.. మోసం చేసింది నువ్వే!" అంటూ స్పష్టంగా చెబుతూ వెళ్ళిపోయాడు. చివరికి కెప్టెన్సీ రేసులో రీతూ %జం% రాము మధ్య పోరు జరిగింది. భరణి టేబుల్‌కు వెళ్లి రాము సపోర్ట్ చేయడంతో, రీతూ గేమ్ నుంచి బయటికి వెళ్లిపోయింది. కెప్టెన్‌గా రాము రాథోడ్ ఎంపికయ్యాడు. ఈ ఫలితం రీతూకి పెద్ద షాక్‌గా మారింది. రౌండ్స్ అయ్యాక, నన్ను మోసం చేశావ్ అంటావా అందరి ముందు అంటూ రీతూ గట్టిగా రియాక్ట్ అయిన, కళ్యాణ్ మాత్రం స్ట్రాంగ్ గా నిలిచాడు. ఇక ఈ రోజు ఎపిసోడ్‌లో నాగార్జున ఈ ఇష్యూపై ఎలా స్పందిస్తాడు అన్నది చూడాలి.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com